# ట్రాన్స్ ఫార్మర్ ధ్వంసం... ఆయిల్ చోరీ

**చిన్నశంకరంపేట, మార్చి 15, ప్రభాతవార్త:** గుర్తు తెలియని వ్యక్తులు ట్రాన్స్ ఫార్మర్‌ను ధ్వంసం చేసి, ఆయిల్‌ను చోరి చేసిన సంఘటన మండల పరిధి మిర్జాపల్లి శివారులో ఆదివారం చోటు చేసుకుంది. ఉదయం వ్యవసాయ పొలాలకు వెళ్లిన రైతులు బోరు మోటార్లు నడవకపోవడంతో విద్యుత్ నియంత్రిక వద్దకు వెళ్లి పరిశీలించారు. గుర్తు తెలియని వ్యక్తులు విద్యుత్ నియంత్రికను ధ్వంసం చేసి అందులోని ఆయిల్‌ను ఎత్తుకెళ్లినట్లు గుర్తించి విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించారు. పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ దినకర్‌బాబు తెలిపారు.



గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసిన ట్రాన్స్‌ఫార్మర్

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త



# నేటి నుంచి హజ్రత్ సూఫీ షా ఉర్సు ఉత్సవాలు

**చౌటకూరు, మార్చి 15, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరులో వెలిసిన హజ్రత్ సూఫీ షా మహమ్మద్ హుస్సేన్ ఉర్ఫ్ ఆబీద్ అలీషా ఘత్తారియుల్ ఖాద్రీ 13వ ఉర్సు ఉత్సవాలు ఈ నెల 16వ తారీఖున నిర్వహించేందుకు నిర్వాహకులు తగు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 10 గంటలకు గుస్ల్ షరీఫ్‌హల్లా షరీఫ్ 11 గంటలకు ఖవ్వాలి, గంధం షరీఫ్, ఫాతేహ ఖానీ కార్యక్రమాలు నిర్వహిస్తామని దర్గా పీఠాధిపతి అహ్మద్ పాషా తెలిపారు. ఉర్సు ఉత్సవాలకు నిర్మల్, అన్నసాగర్, రాయిపల్లి పీఠాధిపతులు మహమ్మద్ జాకిర్ హుస్సేన్, మహమ్మద్ ఖలీల్ హుస్సేన్, అక్రం అలీలు హాజరవుతున్నారన్నారు. ఉత్సవాలను తిలకించేందుకు పుల్‌కల్, హత్నూర, హైద్రాబాద్, జోగిపేట తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశాలు ఉండటంతో భక్తులకు అసౌకర్యం కల్గకుండా నిర్వహకులు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు.



చౌటకూరులో ఉర్సు ఉత్సవాలకు ముస్తాబైన హజ్రత్ సూఫీ షా దర్గా దృశ్యం

# అంబేద్కర్ అడుగుజాడల్లో పయనించాలి

**-మూసి డిప్యూటీ కలెక్టర్ శివకుమార్**

**చౌటకూరు, మార్చి 15, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడల్లో పయనించాలి అని మూసి డిప్యూటీ కలెక్టర్ ఖోల శివకుమార్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బొమ్మారెడ్డిగూడెంలో పంచాయితీ పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు ఖోల శివకుమార్ ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఖోల శివ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగం మూలంగానే సమాజంలో నేడు మానవులు ప్రశాంతంగా జీవనం సాగించగలుగుతున్నారన్నారు. కార్యక్రమంలో దళిత చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పల్లె సంజీవయ్య, గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్, ఉప సర్పంచ్ రజిని గోపాల్, వార్డు సభ్యులు గోపాల్, సుభాష్, నీలాబాయి రాజు, అశ్విత కిట్టు, మేనక గణేష్, శారదా బాబులల్, శ్రవంతి గణపతి, కంది మండల విద్యుత్ ఏఈ ప్రకాష్, మాజీ ఎంపిటిసి సభ్యులు సుదర్శన్, రఘు నాయక్, రవీందర్ నాయక్, శంకర్‌నాయక్, బ్రాహ్మానందరెడ్డి, గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మొగులయ్య, శ్రీనివాస్, మాన్య, నందులాల్, అశోక్, ప్రశాంత్, శివాజీ, రాముల, హరి, సంతోష్, కిషన్, విగేష్, హరిచంద్, మారుతీ మోహన్, తిలక్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.



బొమ్మారెడ్డిగూడెంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ చేస్తున్న మూసి డిప్యూటీ కలెక్టర్ శివకుమార్

# ‘బెల్టు తియ్యరేం’

-గ్రామీణ ప్రాంతాలలో ఏరులై పారుతున్న మద్యం

-వేసవిలో త్రాగునీటికి కరువైనా..మద్యంకు కొదవ లేదు సుమా...

-మాములుకే పరిమితమైన నిఘా అధికార బృందాలు





బెల్టుషాపులకు మద్యం బాటిలను తరలించడానికి కాటన్‌లో ప్యాక్ చేసి సిద్దంగా ఉంచిన దృశ్యం.

**కౌడిపల్లి, మార్చి 15, ప్రభాతవార్త:** మద్యం ప్రియుల ఆసరాను చేసుకోని కొందరు తమ జేబులు నింపుకోవాలనే ఆలోచనతో గ్రామీణ ప్రాంతాల బెల్టుషాపులను ఏర్పాటు చేసుకోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఏరులైన పారుతున్న మద్యం. రోజంతా కష్టపడి సంపాదించిన కూలీ డబ్బులను తమ భర్తలు మద్యంకు బానిసై సాయంత్రం కాగానే బెల్టుషాపుల వద్ద ఉంటూ విచ్చలవిడిగా మద్యం సేవించి, అర్ధరాత్రులకు ఇంటికి వచ్చి భార్యను, పిల్లలను వేధించడం పరిపాటుగా మారి పోయింది. వేసవి కాలం ప్రారంభమైన నాటి నుండి కొన్ని గ్రామాల్లో త్రాగునీటి సమస్య తీవ్రతరమైనప్పటికి.. ఆ గ్రామంలో మద్యంకు కొదవ లేదు సుమా.....! పైగా బెల్టుషాపుల్లో రెడిమెడ్ నీటి బ్యాటిల్స్ ఫ్రిజ్‌లో నుండి చల్లగా పైసలు పడేస్తే ఎంచక్క మద్యం ప్రియులకు లభిస్తుంది. ప్రతి గ్రామంలో మూడు నుండి ఐదు బెల్టుషాపులు గల్లీకి ఒక్కటిగా వెల్లుతుంది. తెల్లవారు జామునుండి అర్ధరాత్రి వరకు బెల్టుషాపులు యాధేచ్ఛగా తెచ్చిఉంటున్నాయి. బెల్టుషాపులు నిర్వాహకులు కల్తీ మద్యంతో పాటు ప్రభుత్వ అనుమతులు కల్గిన మద్యంను వైన్స్‌ల నుండి తీసుకొచ్చి మద్యం ప్రియులకు రూ. 20 నుండి రూ. 60 ల వరకు అధిక ధరకు విక్రయించి వారి జేబులకు చిల్లులు కొట్టి అధిక లాభాలు పొందుతున్నారు. బెల్టుషాపులను ఆరికట్టాల్సిన ఎక్సైజ్ శాఖ వారు మాత్రం ప్రతినెల వచ్చే మాముల మత్తులో పడి దాడులు నిర్వహించి బెల్టుషాపులను ఆరికట్టడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని పలువురు మేధావులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఇదే అదనుగా భావించిన వైన్స్ యజమానులు తమదైన శైలితో బెల్టుషాపుల నిర్వహకులను ప్రోత్సహించి, అధిక మొత్తంలో మద్యం బ్యాటిల్స్‌ను వారికి ఉద్దేశ రూపంలో అమ్మకం చేయడంతో మండల కేంద్రమైన కౌడిపల్లిలో గ్రామ పంచాయతీలో గల రాజరాజేశ్వరి, దుర్గా భావని వైన్స్ దుకాణాలు బెల్టుషాపు నిర్వహకులకు కేరాఫ్ అడ్డగా నిల్చినాయి. దీంతో మారుమూల గ్రామాల్లో సైతం ఏరులై పారుతున్న మద్యం వ్యాపారం, అటు నిర్వహకులకు, ఇటు వైన్స్ యజమాన్లకు మూడు పువ్వులు ఆరు కాయలుగా వ్యాపారం కొనసాగుతోంది. కౌడిపల్లి మండలంలోని 28 పంచాయతీలతో పాటు చుట్టుప్రక్కల మండలాలకు చెందిన పంచాయతీలకు సైతం కౌడిపల్లి దుర్గా వైన్స్, రాజరాజేశ్వరి వైన్స్ దుకాణాల నుండి బెల్టుషాపుల నిర్వాహకులు కొనుగోలు చేస్తున్నారు. ఒక వేళ బెల్టు షాపుల వారు ఇక్కడి వైన్స్ దుకాణాల నుండి మద్యం కొనుగోలు చేయకపోతే ఎక్సైజ్ శాఖ అధికారులతో దాడులు నిర్వహించి మీపై కేసులు పెట్టస్తామంటూ వైన్స్ దుకాణాదారులు బెదిరింపుదు చర్యలకు పాల్పడుతున్నట్లు విశ్వనీయ సమాచారం. కౌడిపల్లిలోని రెండు వైన్స్‌లు పచ్చటి పొలాల మధ్య ఉండటంలో అక్కడి ప్రాంతం పూర్తిగా కాలుష్య మయమైపోయింది వ్యవసాయ సాగుకు తీవ్ర ఇబ్బందులు కల్గుతున్నట్లు రైతులు వాపోతున్నారు.

వైన్స్ దుకాణాదార్లు ప్రభుత్వం ద్వారా సిట్టింగ్ రూమ్ పర్మిషన్ పొందిన నప్పటికి రూమ్‌లో మద్యం ప్రియులకు సరి యైన సౌకర్యాలు కల్పించక పోవడంతో వైన్స్ దుకాణాల ఆవరణంలో, పరిసరాల చుట్టు ప్రక్కల సిట్టింగ్‌లు చేసి మద్యం సేవించిన తర్వాత వ్యర్థ పదార్థాలను అక్కడే వదిలివేయడంతో గాలికి కొట్టుకుపోయి వ్యవసాయ పొలాలలో పెరుకుపోతున్నాయి. ఈ విషయమై సంబంధిత నర్సాపూర్ ఎక్సైజ్ సిఐని ఫోన్ ద్వారా వివరణ కొరడానికి ప్రయత్నం చేయగా సెల్‌ఫోన్ సిగ్నల్స్ అందుబాటులో లేదు. ఇప్పటికైనా సంబంధిత ఎక్సైజ్ అధికారులు, పోలీస్ అధికారులు, జిల్లా ఉన్నతాధికారులు బెల్టుషాపులను ఆరికట్టడంతో పాటు వైన్స్ దుకాణాల యజమాన్లపై వారిపై శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకుంటారో లేదా చూడాల్సింది సుమా...!

# 49వవార్షికోత్సవానికి ముస్తాబైన దేవాలయం

## ఈనెల 16 నుండి 18 వరకు..

**వెల్దుర్తి. మార్చి 15, ప్రభాతవార్త :** మండలంలోని కుకునూరు గ్రామం బస్వాపూర్ క్షేత్రంలో వెలసిన భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి వారి దేవాలయ 49వ వార్షికోత్సవంలో భాగంగా ఈ నెల 16 నుండి 18 వరకు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. తెలంగాణ కాశిగా పేరొందిన భ్రమరాంబ సాహితీ మల్లికార్జున స్వామి ఆలయంలో మల్లన్న గుట్టగా ప్రజలు పిలుస్తూ భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఆలయాన్ని దర్శించి వారి కోరికలను నెరవేర్చుకుంటారు. కోరిన కోరికలు తీర్చే దేవుడిగా పేర్మిన మల్లన్న గుట్ట గ్రామ పరిసర ప్రాంత ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాల నుండి విశేషంగా పాల్గొని ఆలయంలో పూజలు నిర్వహిస్తుంటారు. ఈ గుడిలో ఉన్న పుట్ట లింగం సంవత్సరంలో కొంత పెరుగుతూ ఉంటుందని అలాగే ఆలయం ముందు కోనేరు ఉండడంతో ఎంతో ఆహ్లదకరంగా ఆ ప్రాంతం సంతరించుకుంది. సోమవారం నుండి జరిగే వార్షికోత్సవంలో భాగంగా ఉదయం కుకునూరు గ్రామంలో గల ఆంజనేయస్వామి దేవాలయం నుండి బస్వాపూర్ క్షేత్రంలో గల శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి దేవాలయం వరకు భక్తులచే జెండా ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి గణపతి పూజ అఖండ స్థాపన ధ్వజారోహణము. 17 మంగళవారం నాడు ఉదయం 8:30 కు ప్రధాన దేవత మూర్తులకు ప్రత్యేక పూజలు అభిషేకములు 11 గంటలకు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవము నాలుగు గంటలకు పల్లి శివ 5 గంటలకు బోనాలు సాంస్కృతిక కార్యక్రమాలు అఖండ భజన కార్యక్రమంలో జరుగుతున్నాయి అన్నారు. 18 బుధవారం నాడు ఉదయం 6 గంటలకు రథోత్సవం కార్యక్రమం జరుగుతుందని అందుకు భక్తులు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమం మాధవ నంద సరస్వతి ఆశీస్సులతో జరుగుతుందని అందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పాల్గొనాలని కోరారు .



.వార్షికోత్సవానికి ముస్తాబైన మల్లికార్జున స్వామి దేవాలయం.

# వెంటాడుతున్న యూరియా కష్టాలు

**చిన్నశంకరంపేట, మార్చి 15, ప్రభాతవార్త:**

రైతులను యూరియా కష్టాలు వెంటాడుతున్నాయి. యాసంగి వరి పంట వేసి నెల రోజులు గడుస్తున్నప్పటికి రైతులకు మాత్రం యూరియా కష్టాలు తప్పడం లేదు. ఆదివారం మండల పరిది రుద్రారంకు 450 బస్తాల యూరియా వచ్చిందని సమాచారం రావడంతో రైతులు పెద్ద ఎత్తున చెరుకున్నారు. యూరి యాప్ సరిగ్గా పనిచేయడం లేదని రైతులు వాపోతున్నారు. చాలా మంది రైతుల వద్ద ఆండ్రాయిడ్ ఫోన్‌లు లేవని వారికి అధికారులు ఎలా యూరియా అందిస్తారో అని వారు ప్రశ్నిస్తున్నారు. పాత పద్ధతిలో యూరియా అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# ఇసుక టిప్పర్ సీజ్ కేసు నమోదు...

**పాపన్నపేట, మార్చి 15, ప్రభాతవార్త :**

అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్ లారీని పట్టుకొని పట్టుకొని ఠాణాకు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఆదివారం మెదక్ వైపు నుంచి బొడ్మట్ పల్లి వైపు ఎలాంటి అనుమతులు లేకుండా టిప్పర్ ఇసుక రవాణా చేస్తుందని నమ్మదగిన సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి వెళ్లి పాపన్నపేట గ్రామ శివారులో ఒక టిప్పర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# కుదేలైన పౌల్ట్రీ రైతులు.....



బర్డ్ ఫ్లూ కలకలం.. వేల కోళ్ళు మృతి..

పెంపకానికి చిక్స్ ఇవ్వని పౌల్ట్రీ రంగ సంస్థలు.....

**పాపన్నపేట, మార్చి 15, ప్రభాతవార్త ః**

మెదక్ జిల్లా పాపన్న పేట మండలంలో బర్డ్‌ఫ్లూ కలకలం రేపుతోంది.మండలంలోని నార్సింగి తో పాటు పలు గ్రామాల లోని ఫారాలలో కోళ్ళు మృత్యువాత పడ్డాయి.

గత 15 రోజులక్రితం కొత్త లింగాయి పల్లి శివారులోని ఓ రైతు ఫారాలలోని పెద్ద సంఖ్యలో కోళ్ల మరణించసాగాయి. దీంతో సదరు రైతు ట్రాక్టర్లో కోళ్లను తీసుకుని చుట్టుప్రక్కల గ్రామాల్లో విక్రయించి సొమ్ము చేసుకున్నాడు.వ్యాధిసోకి కోళ్ళు మృత్యువాత పడుతుంటే సదరు పౌల్ట్రీ రంగ సంస్థ కు చెందిన సుప్రవేజర్ వచ్చి మృతి చెందిన కోళ్ళనిపర్శీలించి ఫ్లూ సోకి కోళ్ళు మృత్యువాత పడుతున్నాయని గుర్తించి ఫారం రైతుకు కోళ్ళు మృతిచెందిన వెంటనే ఒక గోతి తీసి ఖననం చేయాలని సూచించగా.సదరు రైతు వ్యాధి సోకిన కోళ్ళను చుట్టూ ప్రక్కల గ్రామాల లో విక్రయించినట్లు సమాచారం.మండలంలో బర్డ్ ఫ్లో విజృంభించిందని. గ్రహించిన పౌల్ట్రీ రంగసంస్థలుఅప్రమత్తమయ్యాయి. పౌల్ట్రీ రైతులకు కోడిపిల్లను నిలుపుదల చేయడంతో .మండలంలోని పౌల్ట్రీ ఫారాలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి.

**..బర్డ్ ఫ్లో అంటే ఏమిటి.... వాటి లక్షణాలు..**

బర్డ్ ఫ్లూ, ఏవియన్ ఇన్ఫ్లుఎంజా అని కూడా పిలుస్తారు, ఇది ఒక వైరల్ ఇన్ఫెక్షన్, ఇది ప్రధానంగా పక్షులను ప్రభావితం చేస్తుంది కానీ కొన్నిసార్లు మానవులకు కూడా వ్యాపిస్తుంది. ఈ ఇన్ఫెక్షన్ ఇన్ఫ్లుఎంజా రకం ఏ వైరస్ల వల్ల వస్తుంది, వీటిలో హెచ్ 5 ఎన్ 1 అత్యంత విస్తృతంగా తెలిసిన మరియు ప్రమాదకరమైన జాతి.

పక్షులలో, వైరస్ మందలలో వేగంగా వ్యాప్తి చెందుతుంది, ఇది సామూహిక వ్యాప్తికి దారితీస్తుంది. అరుదైన సందర్భాల్లో, సోకిన పక్షులతో లేదా కలుషితమైన ఉపరితలాలతో ప్రత్యక్ష సంబంధంలోకి వచ్చే మానవులకు కూడా ఇన్ఫెక్షన్ సంక్రమించవచ్చు. బర్డ్ ఫ్లూ యొక్క మానవ కేసులు తీవ్రమైనవి ఎందుకంటే అనారోగ్యం త్వరగా అభివృద్ధి చెందుతుంది మరియు ముందుగానే నిర్ధారణ చేయబడకపోతే మరియు చికిత్స చేయకపోతే ప్రాణాంతక సమస్యలను కలిగిస్తుంది.

మానవులలో బర్డ్ ఫ్లూ లక్షణాలు ఏమిటి?

మానవులలో బర్డ్ ఫ్లూ లక్షణాలు తరచుగా కాలానుగుణ ఫ్లూ లక్షణాలను పోలి ఉంటాయి కానీ చాలా త్వరగా తీవ్రమవుతాయి. సకాలంలో చికిత్స కోసం ఈ సంకేతాలను ముందుగానే గుర్తించడం చాలా ముఖ్యం. సాధారణ ఏవియన్ ఇన్ఫ్లుఎంజా లక్షణాలు:

జ్వరం మరియు చలి,గొంతు నొప్పి మరియు ముక్కు కారటం,దగ్గు మరియు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు,కండరాల నొప్పులు మరియు అలస,తలనొప్పి,కొన్ని సందర్భాల్లో కంటి ఇన్ఫెక్షన్లు (కండ్లకలక),

**తీవ్రమైన కేసులు వీటికి పురోగమించవచ్చు:**

న్యుమోనియా,తీవ్రమైన శ్వాసకోశ బాధ, బహుళ అవయవ వైఫల్యం లక్షణాలు త్వరగా తీవ్రమవుతాయి కాబట్టి, కోళ్ళతో సంబంధం ఉన్న తర్వాత లేదా ఉత్తరాఖండ్‌లోని ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన తర్వాత ఫ్లూ లాంటి అనారోగ్యంతో బాధపడుతున్న ఎవరైనా వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి.

# కనుల పండుగగా వీరభద్రుడి విమాన రథోత్సవం

- రాత్రంతా యువకుల కేరింతలు, మహిళల కోలాటాలు
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- రథోత్సవానికి భక్తులు భారీ హాజరు

**గుమ్మడిదల,మార్చి 15 ,ప్రభాతవార్త :** గుడి గంటల హోరు. సన్నాయి రాగాలు, యువకుల కేరింతలు, మహిళల కోలాటాలు, బ్యాండ్ మేళాలు, లైట్ల చెముక్కుల నడుమ వీరభద్ర నామ స్మరణతో ఆలయ ప్రాంగణం కోలాహలంగా మారింది. శనివారం రాత్రి అందంగా అలంకరించిన విమాన రథోత్సవం ముందు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆదివారం తెల్లవారుజామున విమాన రథోత్సవం వీరభద్ర నామ స్మరణతో ముందుకు సాగింది. వీరభద్ర నామస్మరణలతో విమాన రథోత్సవం ముందుకు సాగింది. గుమ్మడిదల మున్సి పాలిటీ పరిధి లోని బొంతపల్లి (వీరన్న గూడెం) భద్రకాళి సహిత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో ముఖ్య ఘట్టమైన విమాన రథోత్సవం ఆదివారం తెల్లవారుజామున వీరభద్ర నామస్మరణతో, యువకుల కేరింతలు, మహిళల బ్యాండ్ సన్నాయి. బృందాల రాగాలతో ముందుకు సాగింది శనివారం రాత్రి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఉత్సహ విగ్రహాలను తీసుకువచ్చి ఆలయం ముందు రంగురంగుల విద్యుత్ దీపాలతో పాటు అందమైన పూలతో అలంకరించిన విమానరథో త్సవంలో అధిష్టించారు రథోత్సవం ముందు ఆలయ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, ఈవో శశిధర్ గుప్తా, జూనియర్ అసిస్టెంట్ సోమయ్య, అర్చకుల చేత యజ్ఞ హోమాలను నిర్వహించారు. అనంతరం స్వామివారికి భక్తులు మొక్కులను సమర్పించుకున్నారు. వీరభద్ర నామ స్మరణతో ముందుకు సాగిన రథోత్సవం భక్తుల జయహో వీరభద్ర నామస్మరణతో విమాన రథోత్సవం ఆలయ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి కార్యనిర్వహణ అధికారి శశిధర్ వతనుదారులు ఆలేటి శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో హనుమాన్ దేవాలయం వరకు రథోత్సవం భక్తులు ముందుకు లాగారు అనంతరం అక్కడి నుండి ఆలయం వద్దకు తీసుకువచ్చారు. ఎలాంటి ఇబ్బందులకు గురికా కుండా విమాన రథోత్సవం విజయవంతంగా ముగిసింది. రథోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగారావు, గుమ్మడిదల ఎస్సై లక్ష్మీకాంత్ రెడ్డి, కౌన్సిలర్లు కుమార్ గౌడ్, చూర్ణం చక్రపాణి, ధర్మకర్తలు వీరస్వామి, భాస్కర్ గౌడ్, అశోక్ గౌడ్, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ సురబి నాగేందర్ గౌడ్, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్డ్, అర్చకులు పాల్గొన్నారు.



**భక్తుల సహకారంతో బ్రహ్మోత్సవాలు విజయవంతం:**

చైర్మన్ భక్తుల సహకారం గ్రామ పెద్దల ప్రోత్సాహం ఆలయ సిబ్బంది తో బ్రహ్మోత్సవాలలో ముఖ్య ఘట్టాలైన అగ్నిగుండాలు, కళ్యాణోత్సవం, విమాన రథోత్సవం విజయవంతంగా ముగిశాయని ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి తెలిపారు. ముఖ్య ఘట్టాలైన అగ్నిగుండాలు, కళ్యాణోత్సవం, రథోత్సవ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరైనట్లు తెలిపారు.



# ఎంఆర్‌హెచ్‌ఎస్ చర్చి స్థలం కాపాడండి

**జహీరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త:** జహీరాబాద్ పరిసరాల్లోని రెవ జిబి గార్డెన్ దొర మెమోరియల్ మెథడిస్ట్ సెంట్రల్ చర్చి ఆస్తిని అభివృద్ధి పేరుతో 99 సంవత్సరాల లీజుకు ఇవ్వాలనే తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ చర్చి ప్రాంగణంలో క్రైస్తవులు నిరసన వ్యక్తం చేశారు. చర్చి ప్రాంగణం మిషనరీ రెవ.జి.బి గార్డెన్ పేదలను, నిరక్షరాస్యుల అభ్యున్నతికి అందచేసిన స్థలాన్ని కాపాడుకోవాల్సిన అవసరం సంఘం సభ్యులపై ఉందని సభ్యులు గుర్తు చేశారు. కొత్త చర్చి నిర్మించేందుకు చర్చి సభ్యులు అందచేసిన శ్రమ ఎనలేనిదన్నారు. చర్చి ఆస్తిని లీజుకు ఇచ్చి డబ్బులు సంపాదించాలనే ప్రయత్నం జరడం శుభపరిణామం కాదన్నారు. మెథిడిస్ట్ చర్చికి సంబంధించి వేరే వేరే ప్రాంతాల్లో ఉన్న ఆస్తులను లీజుకు ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయని, సెంట్రల్ చర్చ్ ఆస్తిని కొందరు లక్ష్యంగా చేసుకుని లీజుకు ఇచ్చేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. బిషప్ రెవ సిమియోన్, డిఎస్ఎస్‌హెచ్ హెర్బర్ట్, కొవారి బృంధం సభ్యులు బౌన్సర్‌లతో కలిసి చర్చి ప్రాంగణంలోకి వచ్చే యత్నం చేయగా చర్చి సభ్యులు వారికి అడ్డుకున్నారు. బౌన్సలర్‌లతో కలిసి చర్చి సభ్యులపై దాడి చేసేందుకు యత్నించినట్లు సంఘం సభ్యులు ఆరోపించారు. చర్చి ఆస్తిని దీర్ఘకాల లీజుకు ఇవ్వడం అన్యాయమని సంఘం సభ్యులు పేర్కొన్నారు. ఆస్తి అన్యాక్రాంతం కాకుండా 1931న ప్రారంభమైన ఎంఆర్‌హెచ్‌ఎస్ పాఠశాలలో విద్యను అందుకున్న పూర్వ విద్యార్థులు, అన్ని మతాల పెద్దలు తమకు మద్దతు పలకాలని సంఘం సభ్యులు వినతి చేశారు.





క్యూలైన్‌లలో కిక్కిరిసిన భక్తులు

దర్శనమిస్తున్న వనదుర్గామాత

# ఏడుపాయల్లో భక్తుల సందడి

**పాపన్నపేట, మార్చి 15, ప్రభాతవార్త :** పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల ఆదివారం భక్తులతో కిక్కిరిసింది , వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మ వారి దర్శనం కోసం గంటల తరబడి క్యూలైన్లో వేచి ఉండాల్సి వచ్చింది భక్తులు. ఐతే స్థానికులతో పాటు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు ఏడుపాయలకు చేరుకొని దుర్గామాతను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు , దీంతో ఎక్కడ చూసినా భక్తుల సందడి నెలకొంది, ఈ సందర్భంగా పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం కుంకుమార్చనలు, తల నీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు, ఇందులో భాగంగా వేద పండితులు శంకర శర్మ, పార్థివ్ శర్మ, రాము, నాగరాజు, రాజశేఖర్ శర్మ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులకు ఇబ్బందులు రాకుండా ఏడుపాయల నూతన ఈవో వీరేశం ఆలయ సిబ్బంది, సూర్య శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, బ్రహ్మాచారి, నర్సింలు, బత్తినీ రాజు,వరుణ చారి,నరేష్, తదితరులు ఏర్పాట్లు చేయగా ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ తగిన బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

# మైనార్టీలకు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రులు రాజనర్సింహ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉత్తంకుమార్ రెడ్డి లు



ఐబిలో మంత్రులతో సమావేశమైన మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

**సంగారెడ్డి మున్సిపాలిటీ జనవరి 15, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో ఆదివారం స్థానిక మాజీ ఎమ్మెల్యే టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి నిర్వహించిన దావత్ ఏ ఇఫ్తార్ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మిలాద్ గ్రౌండ్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రులు పాల్గొని తమ సందేశాలను వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీలకు అండగా ఉంటుందని, వారి సంక్షేమానికి పాటుపడుతుందని వారు గుర్తు చేశారు. పవిత్ర రంజాన్ మాసం అందరికీ సుఖ సంతోషాలు కలిగించాలని వారు ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సంగారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ కూన వనిత సంతోష్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు పార్టీ ముఖ్యులు ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, రాజనర్సింహాలతో సంగాడి మాజీ ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్ రెడ్డి సంగారెడ్డి లోని ఐబి లో సమావేశమై నియోజకవర్గ సమస్యల పై చర్చించారు.





ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ మంత్రి చంద్రశేఖర్

# ఇఫ్తార్ విందులో మాజీ మంత్రి చంద్రశేఖర్

**జహీరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త:** జహీరాబాద్ నియోజకవర్గ సిసిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఇఫ్తార్ విందులో మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్ పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపి ఇఫ్తార్ విందును ఆరగించారు. ఇఫ్తార్ విందులో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై నరోత్తం, సిపిఐ జిల్లా కార్యదర్శి జలాలుద్దీన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కండెం నర్సింలు, కాంగ్రెస్ నాయకులు ఎంజి రాములు యాదవ్, నాదల్‌గోరి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆస్మా, బిఆర్ఎస్ నాయకులు షేక్ ఫరీద్, షేకపూర్ కౌన్సిలర్ జవాన్ వకీల్, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.


చిన్నారులకు స్కూల్ యూనిఫాం అందచేసిన దృశ్యం

## అనాథబాలలకు స్కూల్ యూనిఫామ్ అందజేత

**బేగంబజార్, మార్చి 15(ప్రభాతవార్త:** సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ప్రత్యేక రక్షణ దళం అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు స్వాతి లక్రా ఆదేశాల మేరకు ఆదివారం ఉస్మాన్‌గంజ్‌లోని బాస్ అనాథశ్రమంలో బాలురకు స్కూల్‌యూనిఫాం, ఒక రోజు భోజనం, అల్పాహారాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో టిజిఎస్‌పిఎఫ్, సెంట్రల్ కమాండెంట్ జంగయ్య, ఆర్‌బిఐ ఇన్‌స్పెక్టర్ ఎస్.కె.మౌలాలి, బాస్ అధ్యక్షులు మాడిశెట్టి రాకేష్, ప్రధాన కార్యదర్శి టి.భద్రేశ్వర్, కోశాధికారి సి.ఎ. అనిల్‌నాయర్, విజయ్‌బాస్కర్, నార్ల జగదీష్ తదితరులతో కలసి చిన్నారులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులను అక్కున చేర్చుకుని వారికి, విద్య వసతి భోజనం కల్పించి, సమాజానికి ఉత్తమ పౌరులను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ విజయ్‌కుమార్, ఎవి.రావు, ఎఎస్ఐ కె.రాములు, దీపక్ సింగ్, రవి, నవీన్, వెంకటరమణ, రోశయ్య, సుమన్, ఇల్లందు లక్ష్మన్, అశోక్‌కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిని బలోపేతం చేస్తా : అవినాష్ దేవుడా

**గోషామహల్, మార్చి 15 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ బిజెపి సీనియర్ నాయకులుల అవినాష్ దేవుడాను తెలంగాణ రాష్ట్ర బిజెపి ట్రేడ్ సెల్ సహయ కన్వీనర్‌గా నియమించారు. ఈ మేరకు బిజెపి రాష్ట్ర సెక్రటరీ ఎం.గౌతమ్‌రావుఉ నియమాక ఉత్తర్వులను అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ట్రేడ్ సెల్ ద్వారా బిజెపిని మరింత బలోపేతం చేస్తానన్నారు. రాష్ట్రంలో వ్యాపారులతో పాటు చిన్న వ్యాపారుల సంఘాలతో సమావేశాలు నిర్వహించి ముందు వెళ్లనున్నట్లు చెప్పారు. పార్టీ బలోపేతం కోసం వాణిజ్య అభివృద్ధికి తోడ్పడే కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లడంలో తన వంతు కీలకపాత్ర ఫోషించే విధంగా చూస్తానన్నారు. బిజెపి తెలంగాణ అధిష్టానం తనపై ఉంచి ట్రేడ్‌సెల్‌లో భాద్యతలు అప్పగించడం పట్ల పార్టీకి రుణపడి ఉంటానన్నారు. ట్రేడ్ సెల్ కమ్యూనిటిసేవకు, పార్టీ బలోపేతానికి పూర్తి నిబద్ధతతో పని చేస్తానన్నారు.

## యువత సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలి

**సినీ నటుడు విశ్వ కార్తికేయ**


వాక్ ఫర్ ఏ కాజ్‌లో పాల్గొన్న సినీనటుడు విశ్వకార్తికేయ

**బేగంపేట మార్చి 15, ప్రభాతవార్త :** యువత సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలని సినీ నటుడు విశ్వకార్తికేయ అన్నారు. ఆదివారం బచ్‌పన్ ప్రయాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వాక్ ఫర్ ఎ కాజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంజీవయ్య పార్కు నుంచి నెక్లెస్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకార్తికేయ మాట్లాడుతూ చిన్నారులకు విద్య, ఆరోగ్యం, భద్రత, అభివృద్ధి కోసం ఈ సంస్థ పనిచేస్తుందన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం ఎంతో అభినందనీయమన్నారు. నిరక్షరాస్యతను నిర్మూలించండి సంతోషకరమైన బాల్యాన్ని ప్రోత్సహించండి అనే నినాదంతో విద్యార్థులు నడిపే ఎన్జీవో బచ్‌పన్ ప్రయాస్ వాక్ ఫర్ ఏ కాజ్‌ను విజయవంతంగా నిర్వహించారన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు మద్దతు ఇవ్వడం, మెరుగైన విద్యాసౌకర్యాలను అందించడం ద్వారా గ్రామీణ వర్గాలలోని పిల్లల జీవితాలను మెరుగు పర్చడానికి బచ్‌పన్ ప్రయాస్ కృషి చేస్తుందన్నారు. ప్రతి బిడ్డ నేర్చుకోవడానికి, ఆనందకరమైన బాల్యాన్ని పొందేందుకు అర్హులని సంస్థ విశ్వసిస్తుందన్నారు. ఈ నడక నిధుల సేకరణకు చొరవగా పనిచేస్తుందని, అనేక ప్రభావవంతమైన ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వడం లక్ష్యంగా విరాళాలు ఇచ్చిందన్నారు. వీటిలో గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు నీటి శుద్ధి యంత్రాలను విరాళంగా ఇచ్చే ప్రాజెక్టు విక్సార గ్రామీణ ప్రభుత్వ పాఠశాలల్లో బాలికల మరుగు దొడ్లను పునర్నిర్మించడం పై దృష్టి సారించే ఈ ప్రాజెక్టు పునర్నిర్మాణ్ డిజిటల్ అభ్యాసానికి మద్దతుగా ప్రభుత్వ పాఠశాలలకు ప్రాజెక్ట డిజి విజ్ఞాన్ ఉన్నాయన్నారు. గొప్ప మార్పులు ఒక్క అడుగుతోనే ప్రారంభమవుతాయనే సందేశాన్ని ఈ వాక్ గుర్తు చేస్తుందన్నారు.

## ఆదర్శ మహిళా ఎక్సలెన్సీ పురస్కారాల ప్రదానం


మాట్లాడుతున్న హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ రజని

**చిక్కడపల్లి, మార్చి మార్చి 15 (ప్రభాతవార్త) :** శంకరం ఫౌండేషన్, భారతీయ సాహిత్య అనువాద ఫౌండేషన్ సంయుక్తంగా ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ టి.రజని ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రముఖ కవి డా. బిక్కి కృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో జస్టిస్ రజని మాట్లాడుతూ, దేశంలో మహిళలపై వివక్ష, అణచివేత కొనసాగుతుండటంపై ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా ఎదిగినప్పుడే అభివృద్ధి సాధ్యమన్నారు.. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 30 మంది మహిళలకు జాతీయ మహిళా లెజెండరీ, ఆదర్శ మహిళా ఎక్సలెన్సీ పురస్కారాలను అందజేశారు. ప్రొ. ఎం. దేవకి, కమలకుమారి, విజయగోలి, జి. సుభాషిణి, సన్నిధానం లక్ష్మి, కోగంటి ఉషారాణి, పద్మావతి, అలేఖ్య తదితరులు అవార్డులు అందుకున్న వారిలో ఉన్నారు. కార్యక్రమంలో భాగంగా జస్టిస్ బి. చంద్రకుమార్ రచించిన శిర్డిసాయి సాహిత్యంపై ఈ సందర్భంగా సమీక్ష నిర్వహించారు. సంస్థ అధ్యక్షురాలు యలవర్తి ధనలక్ష్మి, సైకాలజిస్ట్ యమునా పాఠక్, కవులు డా. జెల్ది విద్యాధర్, పి.విజయలక్ష్మి పండిట్, వాసిరెడ్డి మల్లీశ్వరి, డా. రాధాకుసుమ, డా. ఆరికపూడి రఘు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో జాతీయ స్థాయి మూగ, బధిర మహిళల క్రికెట్ టోర్నీ

**చిక్కడపల్లి, మార్చి 15(ప్రభాతవార్త) :** జాతీయ స్థాయి మూగ, బధిర మహిళల క్రికెట్ టోర్నమెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్లు తెలంగాణ స్టేట్ క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ది డెఫ్ జనరల్ సెక్రటరీ వివిఎస్ఎల్‌కెఎం ప్రసాద్ ఆదివారం తెలిపారు. గురువారం బాగ్‌లింగంపల్లిలో ఆయన మాట్లాడుతూ, ఏప్రిల్ 7 నుంచి 9వ తేదీ వరకు ఈ క్రీడలు కొనసాగుతాయన్నారు. టోర్నీలో తెలంగాణతోపాటు గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, బీహార్, విదర్భరాష్ట్రాలకు చెందిన మహిళా జట్లు పాల్గొంటాయి. ఈ పోటీల్లో పాల్గొనే తెలంగాణ రాష్ట్ర జట్టు ఎంపికను ఈ నెల 7వ తేదీన చాదర్‌ఘాట్‌లోని విక్టరీ ప్లే గ్రౌండ్స్‌లో నిర్వహించినట్లు అసోసియేషన్ ప్రతినిధులు వెల్లడించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు చిరంజీవి, వైస్ ప్రెసిడెంట్ వి.కె. జయప్రకాష్, కోశాధికారి మొహమ్మద్ ఇమ్రాన్ అలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాన్షీరామ్ 92వ జయంతి

**గన్‌ఫౌండ్రి, మార్చి 15 ప్రభాతవార్త:** బహుజన సమాజ్‌పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కాన్షీరాం 92 జయంతి ఉత్సవాలను ఆదివారం గోషామహల్ నియోజకవర్గం బిఎస్‌పి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గన్‌ఫౌండ్రి డివిజన్ పరిధిలోని నేతాజీనగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాన్యశ్రీ కాన్షీరాం చిత్రపటానికి బిఎస్‌పి గోషామహల్ నియోజకవర్గం ఇన్‌చార్జి నందేష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈకార్యక్రమంలో దళిత అవార్డు గ్రహీత కిషన్‌సింగ్, ఎ.రాజేష్, జి.సి.శేఖరరావు, ఎల్.అనిల్‌సింగ్, పి.దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా భద్రతకు సిసిటివిలు దోహదం

**సీపీ సజ్జనార్**


అపర్ణవన్‌లో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న సీపీ సజ్జనార్

**జూబ్లీహిల్స్, మార్చి 15, ప్రభాతవార్త :** ప్రజా భద్రతకు సీసీటీవీ సాంకేతికత అత్యంత కీలకమని నగర పోలీసు కమిషనర్ సీపీ సజ్జనార్ అన్నారు. ఫిల్మ్‌నగర్ పోలీసుల ఆధ్వర్యంలో షేక్‌పేటలోని అపర్ణ వన్‌లో ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 272 కెమెరాలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మత్తుమందు ఇచ్చి దోచుకునే అంతర్రాష్ట్ర ముఠాలను, ముఖ్యంగా ప్రమాదకరమైన నేపాలీ గ్యాంగ్‌లను పట్టుకోవడంలోనూ, చైన్‌స్నాచింగ్, పిక్‌పాకెటింగ్ వంటి నేరాలను ఛేదించడంలోనూ ఇది ఎంతో దోహదపడిందన్నారు. ప్రస్తుతం సమాజంలో భౌతిక నేరాల కంటే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని, డిజిటల్ మోసాల వల్ల ప్రజలు ప్రతిరోజూ తమ కష్టార్జితాన్ని కోల్పోతున్నారన్నారు. డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లు, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్, ఫేక్ సోషల్ మీడియా ప్రొఫైల్స్ ద్వారా నేరగాళ్లు ప్రజలను దోచుకుంటున్నారన్నారు. ప్రధానంగా విశ్రాంత ఉద్యోగులు పెన్షన్ ప్రయోజనాల పెట్టుబడి విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. అపరిచితుల నుండి వచ్చే అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయవద్దని, తెలియని నంబర్ల నుంచి వచ్చే సందేశాలకు స్పందించవద్దని సూచించారు. నగరంలో నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు ప్రతిఒక్కరూ హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్‌లో భాగస్వాములు కావాలని కోరారు. సైబర్ మోసాల బాధితులకు సహాయం చేసేందుకు, సమస్యలను పరిష్కరించేందుకు సైబర్ మిత్ర కార్యక్రమం నిరంతరం కృషి చేస్తోందని గుర్తు చేశారు. జూబ్లీహిల్స్ జోన్ డిసిపి ఎ. రమణా రెడ్డి మాట్లాడుతూ.. వి.సి. సజ్జనర్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత 'జాగృతి హైదరాబాద్ – సురక్షిత హైదరాబాద్' అనే బృహత్తర కార్యక్రమాన్ని నగర వాసులకు పరిచయం చేశారని తెలిపారు. పోలీసు సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్నారని, దీనిఫలితంగా నగరంలో సైబర్ మోసాల ఫిర్యాదుల సంఖ్య గణనీయంగా తగ్గుముఖం పట్టిందని అన్నారు. మల్టీజోన్ ఐజీ, అపర్ణ వన్ నివాసి ఎస్. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ఒక కెమెరా వంద మంది పోలీసులతో సమానం అన్నారు. ఈ 272 కెమెరాలు 24 గంటలపాటు నిరంతరాయంగా పని చేస్తూ మాన్యువల్ గార్డింగ్‌కంటే మెరుగైన భద్రతను కల్పిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో మల్టీజోన్ ఐజీ ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి, సైబర్ డిసిపి వి.అరవింద్ బాబు, పి.వి.రావు, ఫిల్మ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ ఆకుల రమేష్, సెక్టార్ ఎస్సై పల్లవితోపాటు అపర్ణ వన్ అధ్యక్షుడు పీవీ రావు తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్‌ఎల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి

**బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య**


ధర్నానుద్దేసించి ప్రసంగిస్తున్న ఆర్.కృష్ణయ్య

**ధర్నాచౌక్, మార్చి 15, ప్రభాతవార్త:** వీఆర్‌ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో నిరుద్యోగ జేఏసీ, వీఆర్‌ఏ వారసుల జేఏసీల సంయుక్త ఆధ్వర్యంలో జీవో నెంబర్ 81 ప్రకారం 61 సంవత్సరాలు పైబడిన వీఆర్‌ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పెద్దఎత్తున ధర్నా, నిరసన ర్యాలీ నిర్వహించారు. నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ నీల వెంకటేష్, వీఆర్‌ఏ వారసుల జేఏసీ అధ్యక్షులు ఆంజనేయుల నాయకత్వంలోనిర్వహించిన ధర్నాకు ముఖ్యఅతిధిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ జీవోనెంబర్ 81, 85 ప్రకారం వీఆరఏ వారసులకు ఉద్యోగాలు వస్తాయనే ఆశతో 3,797 మంది 15 నెలలుగా ఎదురుచూస్తున్నారని అన్నారు. జీవోలు ఇచ్చిన తరువాత తండ్రి ఉద్యోగం రాకపోతుందా అని కొంతమంది తండ్రి ఉద్యోగం కోసం అన్న దమ్ములకు ఉన్న కొద్దిపాటి భూమిని రాసివ్వటం, కొంతమంది అప్పులుచేసి, సోదరులకు లక్షల రూపాయలు వాటా కింద ఇచ్చి, ఉద్యోగం రాక, అప్పులు తీర్చలేక, మానసిక వత్తిడికి గురై, ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 456 మంది వీఆర్‌ఏలు మరణించారని, ఇంకా అనేకమంది వీఆర్‌ఏలు అనారోగ్య పాలయ్యారని అన్నారు. వీఆర్‌ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వటం వల్ల నేటి యువత రెవెన్యూ వ్యవస్థలోకి వస్తారని, వారసత్వ వీఆర్‌ఏల సేవలతో రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలిపారు. రెండు లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వానికి 3,797 మంది వారసులకు ఉద్యోగాలు ఇవ్వటం ఒక లెక్కనా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి నిరుద్యోగ సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, రాష్ట్రంలోని అన్ని శాఖలలో ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీ పోస్టులను లెక్కించే విషయంలో కొందరు అధికారులు తప్పుడు విధానాలు అవలంభిస్తున్నారని ఆరోపించారు. ఎంతమంది రిటైర్ అయ్యారు, ఎంత మందికి ప్రమోషన్లు ఇచ్చారు, కొత్త జిల్లాలు ఆఫీసులు రావటంతో ఎన్ని ఉద్యోగాలు సృష్టించారు వంటి అంశాలను దృష్టిలో పెట్టుకోకుండా ఖాళీలు భర్తీ చేస్తున్నారని విమర్శించారు. తక్షణమే వీఆర్‌ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం రెండులక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, లేనిపక్షం ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన వీఆర్‌ఏ వారసుల జేఏసీ నేతలు నిజామాబాద్ నుంచి గంగమల్లు, భూపాలపల్లి నుంచి హరీష్, సిద్దిపేటనుంచి లక్ష్మన్, మెదక్ నుంచి అనిల్, రంగారెడ్డి నుంచి శ్రీనివాసులు, అదిలాబాద్ నుంచి శ్రీనివాస్, కామారెడ్డి నుంచి యాదల్, బీసీ సంక్షేమ సంఘం నేతలు జిల్లపల్లి అంజి, రాజేందర్, శివకుమార్‌యాదవ్, రాందేవ్ మోడి మరియు వివిధ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చిన వీఆర్‌ఏలు, వీఆర్‌ఏల వారసులు హాజరయ్యారు. ధర్నా అనంతరం పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు.

## బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా మల్లేష్ యాదవ్

**అత్తాపూర్ మార్చి 15,ప్రభాతవార్త :** బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా పొన్నమని మల్లేష్‌యాదవ్‌ను ఆ పార్టీ అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా మల్లేష్‌యాదవ్ మాట్లాడుతూ...తనపై నమ్మకంతో బిజెపి రంగారెడ్డి రూరల్ జిల్లా కార్యదర్శిగా నియమించడం ఆనందంగా ఉందని, ఈ అవకాశం కల్పించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్‌భూపాల్‌గౌడ్, చేవెళ్ల ఎంపి కొండ విశ్వేశ్వర్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సాధారణ కార్యకర్త కష్టాన్ని గుర్తించి నాకు అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, రంగారెడ్డి రూరల్ జిల్లాలో పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## గౌతమ్ మోడల్ స్కూల్‌లో ప్రీప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**నిజాంపేట్, మార్చి 15, ప్రభాతవార్త :**
ప్రగతినగర్‌లోని అలీప్ సర్కిల్ గౌతమ్ మోడల్ స్కూల్‌లో ప్రీప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పట్టాలు అందుకున్న చిన్నారులు, వారి తల్లిదండ్రులు ఆనందంతో ఉత్సాహంగా కనిపించారు. ఈ సందర్భంగా డీన్ రవి కుమార్, ప్రిన్సిపాల్ సామ్యూ మాట్లాడుతూ చిన్నపటి నుంచే కష్టపడి చదువుతూ, తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు.

## పోచమ్మ ఆలయ నిర్మాణానికి రూ.50 వేలు విరాళం

**కొంపల్లి, మార్చి 15, ప్రభాతవార్త :** సూరారం డివిజన్ శివాలయ నగర్‌లోని పోచమ్మ గుడి నూతన ఆలయ నిర్మాణానికి 129 డివిజన్ బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, విశ్వకర్మ కాలనీ అధ్యక్షుడు కే. శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం రూ.50,000 విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా స్థానికులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ గౌడ్, అశోక్ గౌడ్, గోపాల్ నాయక్, నాగరాజ్, ఎస్. వెంకట్రాములు, మధుసుదన్ రెడ్డి, సందీప్, శివాలయ నగర్ బస్తీవాసులు, మహిళలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**జాతీయ షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం**

## నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం


కార్యవర్గసభ్యులను సత్కరిస్తున్న దృశ్యం

**ముషీరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త:** జాతీయ షెడ్యూల్డ్ కులాలహక్కుల పరిరక్షణ సంఘం, రాష్ట్ర నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు. ఆదివారం లోయర్ ట్యాంక్ బండ్‌లోని అంబేద్కర్‌భవన్‌లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో జాతీయ అధ్యక్షులుగా రాజు వస్తాద్‌ను, జాతీయ ప్రధాన కార్యదర్శిగా బి.హరికృష్ణ, నగర అధ్యక్షులు సత్యనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని, ఎస్సీ కులాల హక్కుల పరిరక్షణ సంఘం అన్ని రంగాలలో జరుగుతున్న అన్యాయాలను, వివక్షతను సమర్థవంతంగా ఎదుర్కొని, సాంఘిక, ఆర్థిక సమానత్వం కోసం, అభివృద్ధి కోసం ఎన్ని ఇబ్బందులు, ఆటంకాలు ఎదురైనా, పట్టుదలతో అకుంఠిత దీక్షతో ఎస్సీల అభివృద్ధికి పాటుపడతామని వారు ప్రమాణం చేశారు. రాయకంటి నర్సింగ్‌రావు ఎన్నికల అధికారి సమక్షంలో నూతనంగా ఎన్నికైన కార్యవర్గం ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా శిధిలావస్థలో ఉన్న అంబేద్కర్ భవన్ పునర్నిర్మాణం చేయుటకు క్యాబినెట్ మంత్రులను సంప్రదించి, ప్రభుత్వం తరఫున టెండర్ల ద్వారా నిర్మాణం చేయించాలని తీర్మానించారు. ఈ సమావేశంలో నాయకులు పి.జగన్నాథం, ముత్తయ్య, వెంకటేశం, వైద్యనాథ్, పచ్చ శ్రీనివాస్, అనిల్, నవీన్, శోభారాణి, ఆకుల సుదర్శనం, వందనం, ఆవుల సుధీర్ మరియు రాష్ట్ర జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# 21న 'మా భగవతి విశాల్ జాగరణ్'

**మా వైష్ణోదేవి మాతా జాగరణ్ మండల్**



వివరాలు వెల్లడిస్తున్న మా వైష్ణోదేవి మాతా జాగరణ్ మండల్ కోర్ కమిటీ సభ్యులు

**హైదరాబాద్, మార్చి 15 ప్రభాతవార్త**
హైదరాబాద్ సనాతన సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా, దైవిక రక్షణ, కుటుంబాల ఆశీర్వాదం కోసం ప్రేమ, కరుణ, భక్తి, ధర్మంవంటి విలువలను పెంపొందించేందుకు ఈనెల 21వ తేదీన నాంపల్లి, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో 'మా భగవతి విశాల్ జాగరణ్' ను పెద్దఎత్తున నిర్వహిస్తున్నట్లు మా వైష్ణోదేవి మాతా జాగరణ్ మండల్, హైదరాబాద్ కోర్ కమిటీ సభ్యులు రామ్‌కిషన్ అగర్వాల్, అంజనీకుమార్ అగర్వాల్, రాకేష్ నర్సింగ్‌పురియా, సంజయ్ అగర్వాల్, ధీరజ్ అగర్వాల్, మనీష్ అగర్వాల్, పురుషోత్తం అగర్వాల్, ముఖేష్ అగర్వాల్, రాకేష్ జలాన్, సూర్యకమల్ జి.పుత్రా, అంజనీకుమార్ సరోగి ప్రకటించారు. ఆదివారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో మా భగవతి విశాల్ జాగరణ్ సంస్థ ఏర్పాట్లలో భాగంగా వారు భూమి పూజ నిర్వహించి అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 21న సాయంత్రం ఏడు గంటలకు ప్రముఖ వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మా భగవతి విశాల్ జాగరణ్ ప్రారంభమౌతుందని, జోధ్‌పూర్‌కు చెందిన ప్రముఖ జాతీయవాద గాయకుడు ఛోటూసింగ్ రావ్నా న్యూఢిల్లీకు చెందిన ప్రముఖ భజన గాయకుడు సుమిత్ సైని, హైదరాబాద్‌కు చెందిన ప్రధాన భజన గాయకుడు భజన సామ్రాట్ మురారిదహిమా తదితరులు పూజలో భాగంగా భజనలు, భక్తి గీతాలు ఆలపిస్తారని వారు తెలిపారు. సుమారు 20 వేల మంది భక్తులు హాజరవుతారని, ఉచిత ప్రవేశం, ఫలహారాలు, విందు, ప్రసాదం జాగరణకు హాజరయ్యే భక్తులకు ఉచితంగా పంపిణీ చేయబడుతుందని వారు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు తదితరులు హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందుతారని వారు తెలిపారు. తల్లి భగవతి ఆస్థానంలో అఖండ జ్యోతి, మహాసభ, అతీంద్రియ దర్శనం, భజన గంగా, మాత నిధి, తారా రాణి కథ, ఆర్తి వంటివి జరుగుతాయని, భక్తులందరూ కుటుంబసభ్యులతో, సన్నిహితులతో వచ్చి తల్లి భగవతి ఆశీస్సులకు పాత్రులై వారి జీవితాన్ని విజయవంతం చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు.


సభలో పాల్గొన్న మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు తదితరులు

## బహుజన రాజ్యాధికార స్థాపకుడు కాన్షీరాం

**మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు**

**చిక్కడపల్లి, మార్చి 15 (ప్రభాతవార్త) :** భారత రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించిన సామాజిక వేత్త, బహుజన రాజ్యాధికార స్థాపకుడు కాన్షీరాం అని మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కాన్షిరాం 92వ జయంతి వేడు కలు బంధు సొసైటీ హైదరాబాద్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు పల్లెల వీరస్వామి నేతృత్వంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మోత్కుపల్లి నరసింహులు, విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి భరత్ భూషణ్ మాట్లాడుతూ సమాజంలో అణచివేతకు గురవుతున్న వర్గాల సాధికారత కోసం కాన్షీరాం చేసిన పోరాటం మరువలేనిదన్నారు. సభలో సొసైటీ సొసైటీ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పల్లెల వీరస్వామి, ఎం.కనకయ్య, ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన పలువురు ప్రొఫెసర్లు, విద్యార్థి సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సభలో ప్రొఫెసర్ డాక్టర్ ఏ చక్రపాణి, ప్రొఫెసర్ ముత్తయ్య, డాక్టర్ చీమ శ్రీనివాస్, ప్రొఫెసర్ నతానియేలు, ప్రొఫెసర్ కోల జనార్దన్, దున్న యాదగిరి, రాజగోపాల్, రాయబడి పాండురంగ చారి, బీరెల్లి రాము, బుర్ర శ్రీనివాస్, శివ నాయక్, శివ ప్రసాద్, సిహెచ్ లక్ష్మణ్, వశపక నరసింహ, గండి కృష్ణ, నరసింగరావు, ఆంజనేయులు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు. టి.దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## నయన మనోహరం దివ్య కథక్ శైలి నృత్యం

**రవీంద్రభారతి, మార్చి 15 ప్రభాతవార్త:** కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత ప్రముఖ నాట్యగురు రాఘవరావ్‌భట్ పర్యవేక్షణలో సుప్రసిద్ధ నాట్యగురువు మంగళాభట్ కొరియోగ్రఫీచేసిన అంశాలను యువ నర్తకి దివ్యపాఠక్ కథక్ శైలిలో నృత్యవిన్యాసం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో నవరసభరితంగా ఆద్యంతం నయనమనోహరం కావించింది. ప్రముఖ ఆకృతి కథక్ కేంద్రం ఆధ్వర్యంలో దివ్యపాఠక్ కథక్ నృత్యప్రదర్శనలు గురుస్తోత్రంతో కథక్ నృత్యసంప్రదాయంలో ప్రారంభించి హిందూస్తానీ శాస్త్రీయ సంగీతంలో 16 బిట్స్ తీన్‌తాల్‌ను అలవోకగా ప్రదర్శించి దివ్య ప్రతిభకు పద్దంపట్టింది. మీరా భజనను శృతి లయాత్మకంగా నర్తించి హర్షధ్వానాలతో అందరి ప్రశంసలందుకుంది. ధృపద్ శైలిలో రాధాకృష్ణుల ప్రేమను వర్ణిస్తూ ప్రదర్శించిన ధమార్ అంశం కనువిందు చేసింది. లక్నో ఘరానాలో భక్తిభావోద్వేగాల సంగమంగా సెమీక్లాసికల్ ఠుమ్రీ, దశావతార అంశాలు దివ్య నాట్యచతురతకు తార్కాణంగా నిలిచాయి. చివరిగా సంప్రదాయ తరానాతో తన ఆరంగేట్రంను సుసంపన్నం చేసింది. చివరిగా దివ్య పాఠక్ రాఘవరాజ్‌భట్‌కు ఘనంగా గురుపూజ కావించి భక్తిని చాటుకుంది. అతిథులు దివ్యను సన్మానించి శుభాశీస్సులు అందజేశారు.

## ఆలయాల అభివృద్ధికి చేయూత: మాజీ కార్పొరేటర్

**కుత్బుల్లాపూర్, మార్చి 15 ప్రభాతవార్త :** ఆధ్యాత్మిక చింతన కేవలం ఆలయాల అభివృద్ధితోనే సాకారమవుతుందని కుత్బుల్లాపూర్ మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్ అన్నారు. చింతల్ న్యూ వివేకానందనగర్ కాలనీలోని శ్రీగణపతి దేవాస్థాన అభివృద్ధికోసం నిర్వాహకుల విజ్ఞప్తిమేరకు రూ. ఐదు లక్షలకు చెందిన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కె.ఎం.గౌరీష్ మాట్లాడుతూ దశాబ్దాలుగా ప్రసూనానగర్ కాలనీ వాసుల సంక్షేమానికి కట్టుబడి వున్నట్లు తెలిపారు. చింతల్‌లోనే ప్రసూనానగర్‌కాలనీకి ప్రత్యేకస్థానం ఉందని గుర్తుచేశారు. ఈసందర్భంగా శ్రీ గణపతి ఆలయ నిర్వాహకులు, సంక్షేమ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అధిక విద్యుత్ బిల్లులపై అవగాహన

**జూబ్లీహిల్స్, మార్చి 15, ప్రభాతవార్త :** తెలంగాణలో వ్యాపార సంస్థలకు అనుకోకుండా అధికంగా వచ్చే విద్యుత్ బిల్లులపై అవగాహన కల్పించేందుకు హైదరాబాద్‌కు చెందిన సాంకేతిక సంస్థ భారత్ స్మార్ట్ సర్వీసెస్ ఉగాది సంకల్పం–2026: జీరో ఎక్సెస్ బిల్ తెలంగాణ ఉద్యమాన్ని చెర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలో ప్రారంభించింది. ముఖ్యంగా ఎల్‌టీకేవీఏహెచ్ విద్యుత్ వినియోగదారులకు అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశంగా ఇది పనిచేస్తుంది. ఇటీవల కొన్ని వ్యాపార సంస్థలకు ఎటువంటి కార్యకలాప మార్పులు లేకుండానే విద్యుత్ బిల్లులు అకస్మాత్తుగా భారీగా పెరిగిన ఘటనలు నమోదయ్యాయని సంస్థ పేర్కొంది. కొన్ని సందర్భాల్లో నెలకు సుమారు రూ.2 లక్షలుగా ఉన్న బిల్లు రూ.12 లక్షల వరకు పెరిగిన ఉదాహరణలు ఉన్నాయని వెల్లడించింది. ఈ నేపథ్యంలో సంస్థకు చెందిన సుమారు 60 మంది సిబ్బంది చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలోని వ్యాపార సంస్థలను ప్రత్యక్షంగా సందర్శించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పవర్‌ఫ్యాక్టర్, డిమాండ్ విధానం, లీడ్–లాగ్ పరిస్థితులు, గుర్తించని విద్యుత్ నష్టాలువంటి అంశాలు అధిక బిల్లులకు ఎలా కారణమవుతాయో వ్యాపారులకు వివరించారు. ఈ సందర్భంగా సంస్థ సహ వ్యవస్థాపకుడు, సీఈఓ సికిందర్ రెడ్డి తండ్రా మాట్లాడుతూ రోజుకు ఒక నిమిషం సమయం కేటాయించి విద్యుత్ వినియోగాన్ని పరిశీలిస్తే అధిక బిల్లులను నివారించవచ్చని సూచించారు. రాష్ట్రంలో దాదాపు రెండు లక్షల ఎల్‌టీకేవిఏహెచ్ వినియోగదారులు ఉన్నందున మరింత అవగాహన అవసరమని సంస్థ తెలిపింది. మార్చి 31 వరకు లీడ్ అన్‌బ్లాకింగ్ గడువు ఉండడంతో వినియోగదారులు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించింది.


వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

## చోరీ చేసిన 24 గంటల్లో నిందితుడి అరెస్ట్

**వివరాలు వెల్లడించిన పోలీసులు**

**కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 15, ప్రభాతవార్త:**
కూకట్‌పల్లి సౌత్ ఇండియా షాపింగ్ మాల్ సమీపంలో చైన్ స్నాచింగ్ ఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం...శనివారం సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో బాచుపల్లి ప్రగతినగర్‌లో నివాసముండే నందిపల్లి కిరణ్(40) షాపింగ్ కోసం కూకట్‌పల్లికివచ్చి భార్య ఆలస్యంగా రావడంతో సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ వైపు నడుచుకుంటూ వెళ్తుండగా, 6.00 గంటల సమయంలో ఒక వ్యక్తి స్కూటీపై వెనుక నుంచి వచ్చి బెదిరించి, అతడి మెడలో ఉన్న సుమారు 24 గ్రాముల బంగారు గొలుసును లాక్కొని అక్కడి నుంచి పరారయ్యాడు. ఆ బంగారు గొలుసు విలువ సుమారు రూ.25,000 ఉంటుందని తెలిపారు. ఫిర్యాదుదారు మళ్లీ చూసినట్లయితే నిందితుడిని గుర్తించగలనని తెలిపారు. ఈ కేసును డీసీపీ కూకట్‌పల్లి జోన్ రితిరాజ్ ఆదేశాలమేరకు, ఏసీపీ బాలానగర్ జోన్ నరేష్ రెడ్డి పర్యవేక్షణలో, కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ క్రైమ్ సిబ్బంది సీసీఎస్ బాలానగర్ టీమ్ కలిసి సీసీటీవీ ఫుటేజీలు పరిశీలించి, సాంకేతిక ఆధారాలు సేకరించి, ఫీల్డ్ స్థాయిలో దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తు సందర్భంగా పోలీసు బృందం చురుకైన చర్యలు తీసుకొని ఈ కేసులో కూకట్‌పల్లి మూసాపేట ప్రాంతానికి చెందిన మనుపర్తి సతీష్ (41) అనే నిందితుడిని అరెస్ట్ చేశారు. పోలీసు బృందం సమన్వయంతో, సమర్థవంతంగా పనిచేయడం వల్ల ఘటన జరిగిన 24 గంటల లోపే నిందితుడిని అరెస్ట్ చేయగలిగారు. ఈ ఆపరేషన్‌లో కూకట్‌పల్లి సీఐ సుబ్బారావు, ఎస్సై కె. గిరీష్ కుమార్, ఎస్ ఐ పి రవీందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ భాస్కర్, కానిస్టేబుల్ అజామ్, నాగార్జున రెడ్డి సీసీఎస్ బాలానగర్ టీమ్ కీలక పాత్ర పోషించారు.

## గ్రామాభివృద్ధిలో కార్మికుల సేవలు అమూల్యం

**సర్పంచి అశోక్ నాయక్**

**చిన్నశంకరంపేట, మార్చి 15, ప్రభాతవార్త:** గ్రామ పరిశుభ్రత కోసం నిత్యం కష్టపడుతున్న కార్మికుల సేవలు అమూల్యమైనవని మాందాపూర్ తండా సర్పంచి అశోక్ నాయక్ అన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. చందాపూర్‌లో సర్పంచి క్రిష్ణగౌడ్; చందంపేటలో సర్పంచి నాయిని ప్రవిణ్ కుమార్, కామారం తండాలో సర్పంచి మోహన్ నాయక్, తదితర గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు.

## పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర సరుకుల పంపిణీ

**పుల్‌కల్, మార్చి 15, ప్రభాతవార్త:** ఉమ్మడి పుల్‌కల్ మండల పరిధిలోని ఎస్ ఇటిక్యాల గ్రామ పంచాయితీలో సేవలు అందచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు సర్పంచ్ డాకూరి స్వప్న సురేందర్‌గౌడ్ ఆదివారం నిత్యావసరర సరుకులను పంపిణి చేశారు. పారిశుద్ధ్య కార్మికులు గ్రామస్థులకు అందచేస్తున్న సేవలను ఎనలేనివని సర్పంచ్ కొనియాడారు. కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని కొబ్బరి నూనె, సర్ఫు ప్యాకెట్లు, స్నానం, బట్టల సబ్బులను సర్పంచ్ అందేచేశారు. ప్రతి నెల కార్మికులకు నిత్యావసర సరుకులను అందచేస్తామని సర్పంచ్ స్వప్న సురేందర్‌గౌడ్ పేర్కొన్నారు.



పారిశుద్ద కార్మికులకు నిత్యావసర సరుకులను పంపిణి

## పారిశుద్ధ్య కార్మికులకు ఘన సత్కారం

**బెజ్జంకి, మార్చి 15, ప్రభాతవార్త :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఆదివారం మండలంలోని ఆయా గ్రామాల్లో పంచాయతీ పాలకవర్గం సభ్యులు పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో ఘనంగా సత్కారించారు. మండలం కేంద్రంలోని పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య కేంద్రం వైద్యురాలు మాధురి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. లక్ష్మీపూర్‌లో వార్డు సభ్యుడు బోనగిరి మహేష్ తన స్వంత ఖర్చులతో పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య సంరక్షణ కిట్లు సమకూర్చగా సర్పంచ్ ముక్కిస కవిత పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాలలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



పారిశుద్ధ్య కార్మికులను సత్కరిస్తున్న దృశ్యం

## పారిశుద్ధ్య కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

**మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మికొమురయ్య**

**హుస్నాబాద్ టౌన్, మార్చి 15, ప్రభాతవార్త:** హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం పారిశుద్ధ్య కార్మికులకు పిపిఈ కిట్లను మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మీకొమురయ్య, మున్సిపల్ కమిషనర్ తాటి మల్లిఖార్జున్‌గౌడ్‌లు పంపిణీ చేశారు. అనంతరం మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికుల ఆరోగ్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని వారికి రక్షణ పరికరాలు అందించడం ముఖ్యమని చైర్‌పర్సన్ లక్ష్మికొమురయ్య తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులను కంటికి రెప్పలా కాపుడుకుంటామని హామీ ఇచ్చారు.
పారిశుద్ధ్య కార్మికులు, ప్రజా ఆరోగ్య పరిరక్షణలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారని, వారి ఆరోగ్యం కోసం ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బూర్గు లతకిష్టస్వామి, కొండ రజిత, తిరుపతి, బొలిశెట్టి రాజు, సావుల మంజుల, పూదరి వరప్రసాద్, గాదెపాక రవీందర్, వాలా సుప్రజనవీన్‌రావు, బత్తుల స్వరూప, శానిటరీ ఇన్స్పెక్టర్ బాలఎల్లం, మున్సిపల్ సిబ్బంది, మెప్మా రిసోర్స్ పర్సన్స్, వైద్య సిబ్బంది ఉన్నారు.



పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు చేపిస్తున్న దృశ్యం

## పారిశుద్ధ్య కార్మికులకు పీపీఈ కిట్లు...

**ఆరోగ్య పరీక్షలతో మున్సిపల్ ప్రత్యేక శిబిరం....**

**రామాయంపేట, మార్చి 15, ప్రభాతవార్త :**
రామాయంపేట మున్సిపాలిటీలో ప్రజా ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ ప్రణాళిక)లో భాగంగా ఆదివారం నాడు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల కోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 10:30 గంటలకు పీపీఈ కిట్ల పంపిణీతో పాటు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

ఈ శిబిరంలో పారిశుద్ధ్య కార్మికులకు వైద్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సూచనలు అందించారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం నిరంతరం పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ అధికారులు తెలిపారు.



రామాయంపేటలో పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలకవర్గ సభ్యులు దేవుని రంజిత్, భైరం స్వప్న, కొక్కు ప్రవీణ్, మద్దెల మాధవి రమేష్, మేనేజర్ రఘువరన్. వైద్యులు వాసవి, వెంకటేశ్వరరావు, ఆశా సిబ్బంది, ఏఎన్‌ఎంలు, శానిటేషన్ వర్కర్లు పాల్గొన్నారు.

## గ్రామ ఆరోగ్యానికి పారిశుద్ధ్య కార్మికులే వెన్నెముక....

**ప్రజల ఆరోగ్య రక్షణకు కృషి చేస్తున్న కార్మికుల సేవలు మరువలేనివి...**

**కాట్రియాల సర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్....**

**రామాయంపేట, మార్చి 15, ప్రభాతవార్త :**
గ్రామంలోని ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలంటే పారిశుద్ధ్య కార్మికుల పాత్రే కీలకమని రామాయంపేట మండలం కాట్రియాల సర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్ అన్నారు. గ్రామంలో ఆదివారం నాడు పారిశుద్ధ్య కార్మికులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను సర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్ శాలువాలతో సన్మానించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రత, ప్రజల ఆరోగ్యం కాపాడటంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. గ్రామంలో నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్య రక్షణకు కృషి చేస్తున్న కార్మికుల సేవలు మరువలేనివని పేర్కొన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అందరూ సహకరించాలని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్థులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కొడిపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే పంచాయతీ కార్మికుల బాధ్యత

**-సర్పంచ్‌ల ఫోరమ్ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణాగౌడు**

**కౌడిపల్లి, మార్చి 15, ప్రభాతవార్త:** గ్రామాన్ని పారిశుద్ధ్యంగా ఉంచి, స్వచ్ఛమైన వాతావరణాన్ని గ్రామ ప్రజలకు అందజేస్తూనే మండలంలోనే కౌడిపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే పంచాయతీ కార్మికులపై గురుతర బాధ్యత ఉందని సర్పంచుల ఫోరమ్ జిల్లా ఉపాధ్యక్షులు, మండల అధ్యక్షులు, కౌడిపల్లి గ్రామ సర్పంచ్ చంద్రం కృష్ణాగౌడు పేర్కొన్నారు. ఆది వారం నాడు పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు బట్టల పంపిణి, ప్రతి ఒక్క కార్మికుని శాలువాలతో సన్మానించే కార్యక్రమాని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రం కృష్ణాగౌడు మాట్లాడుతూ మీరందరూ ఆరోగ్యంగా ఉండి, పారిశుద్ధ్య పనులను ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేస్తూనే ముందుకు తీసుకెళ్లాలని ఆయన కొరారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు బట్టలను పంపిణి చేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈయన తోపాటు ఉప సర్పంచ్ శ్వేతా మల్లికార్జున్ గౌడు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, కారోబార్ యేల్లం తదితరులు పాల్గొన్నారు.



పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో ఘనంగా సన్మానించిన సర్పంచుల ఫోరమ్ జిల్లా ఉపాధ్యాక్షులు, గ్రామ సర్పంచ్ చంద్రం కృష్ణాగౌడు

# రూ.29 లక్షలతో సిసి రోడ్లకు శంకుస్థాపన

**సదాశివపేట, మార్చి 15 (ప్రభాతవార్త):** సదాశివపేట మండలంలోని ముబారక్‌పూర్-ఏ, వెల్టూర్, కొనాపూర్, నాగసన్‌పల్లి గ్రామాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. గ్రామాల అభివృద్ధికి ఈ రోడ్లు ఎంతో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. పనులు ప్రారంభమైన గ్రామాల వివరాలు:ముబారక్‌పూర్-ఏ - రూ. 7 లక్షలు, వెల్టూర్ - రూ. 8 లక్షలు ,కొనాపూర్ - రూ. 8 లక్షలు, నాగసన్‌పల్లి - రూ. 6 లక్షలు, ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కి డప్పు చప్పుడులతో ఘన స్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు కార్యక్రమానికి హాజరై తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం కొనాపూర్ గ్రామ సర్పంచ్ అనిల్ రెడ్డి, వార్డ్ సభ్యులు ఆశం, ఆదిల్ ఆధ్వర్యంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ నాయకత్వంలో పనిచేయాలని నిర్ణయించుకొని బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికల వరకు మాత్రమే పార్టీలు, రాజకీయాలు ఉంటాయని, ఆ తర్వాత ప్రజలు గెలిపించిన ప్రతినిధులు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు. సర్పంచులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి గ్రామాల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో మండల పార్టీ అధ్యక్షులు పెద్దగోల్ల ఆంజనేయులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడిల సుధీర్ రెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ ,ఏఈ కోటేశ్వరరావు, ముబారక్ పూర్ సర్పంచ్ నవీన్ కుమార్, కొనాపూర్ సర్పంచ్ అనిల్ రెడ్డి, వెల్టూర్ సర్పంచ్ తోట కిష్టయ్య, నాగ్సన్పల్లి సర్పంచ్ రవికుమార్ బబ్బిలి గామా సర్పంచ్ కిష్టారెడ్డి, మాజీ సర్పంచ్లు లక్ష్మారెడ్డి, శేఖర్ ,నల్ల ల కుమార్ ,గడ్డమిది సత్యనారాయణ ,దశరథ్ మాణిక్ రెడ్డి , శ్రీని వాస్ మాజీ ఎంపిటిసిలు శివకుమార్ రాములు నాయకులు శంభు ప్రసాద్ ,హుస్సేన్, శివకుమార్ ,రాందాస్, సంతోష్ జాఫర్ అంజయ్య వినోద్ ఆంజనేయులు ,రవికు మార్ ,జాఫర్ ఆయా గ్రామల ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన తునికి నల్ల పోచమ్మ ఆలయం

**కౌడిపల్లి, మార్చి 15, ప్రభాతవార్త:** జిల్లాలలోనే రెండవ అతి పెద్ద జాతరగా పేరుగాంచిన తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయం ఆది వారం నాడు భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండియే భక్తుల తాకిడి పెరుగుతుపోయింది. తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయ ఇంచార్జి ఈవో రంగరావు ఆధ్వర్యంలో ఆలయ పూజారి శివప్ప వేదమంత్రాల నడుమ అమ్మవారికి పంచామృత అభిషేకాలు నిర్వహించి, కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత భక్తులకు దర్శనాలను కల్పించారు. శివ సత్తుల శిగాలు, డప్పు చప్పుల దరువుల నడుమ అమ్మవారికి భక్తులు బోనాలను ఊరేగింపుగా తీసుకోచ్చి ఆలయం చుట్ట ప్రదక్షణలు చేసిన తర్వాత అమ్మవారి ఎదుట బోనం నైవేద్యాలను పెట్టి, తీర్థ ప్రసాదాలను స్వీకరించి, అమ్మ ఆశీర్వాచనం పోందారు. కొంత మంది భక్తులు తమ కోరికలు తీర్చిన శ్రీ నల్ల పోచమ్మ తల్లికి ఓడి బియ్యం సమర్పించి, జంతు బలి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం వద్ద భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయం సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకున్నారు. దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమకు తొచినంత విరాళాలు ఇస్తే భక్తులకు కాటేజ్‌లు నిర్మించబడుతాయని ఇంచార్జి ఈవో రంగ రావు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వీరితో పాటు ఆలయం జూనియర ఆసిస్టెంట్ వెంకట్ రెడ్డి, ఆలయ పూజారి రాజేశ్వర్, గ్రామ పెద్దలు సాయాగౌడు, శంకర్, శేఖర్, చల్ల మల్లేశం, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయంలో మొక్కులు తీర్చుకుంటున్న భక్తుల దృశ్యం




## ఘనంగా అక్షర స్కూల్ వార్షికోత్సవం

**నర్సాపూర్, మార్చి 15, ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణంలోని అక్షర స్కూల్ వార్షికోత్సవం శవారం రాత్రి ఘనంగా నిర్వహించారు, ఈ వార్షికోత్సవం సందర్భంగా పాఠశాలకు చెందిన విద్యార్థులు డిజె పాటల మధ్య నిర్వహించిన డ్యాన్సులు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ తారా సింగ్ మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదివి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. విద్యార్థులకు తల్లిదండ్రులు జన్మనిస్తే వారి భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని గుర్తు చేశారు.

### కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, మార్చి 15 ,ప్రభాతవార్త :** ఖేడ్ మండల పరిధిలోని జుక్కల్ శివారులోనీ కన్వెన్షన్ హాల్ నందు ఆదివారం కల్హేర్: 40, నారాయణఖేడ్:87, కంగ్టి:59, మానూర్:2, నగల్ గిద్ద:1, సిర్గాపూర్:23, మొత్తం చెక్కులు :228 చెక్కులను లబ్ధిదారులకు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అందజేశారు. ఎమ్మెల్యే సంజీవ రెడ్డి మాట్లాడుతూ పేదలకు పార్టీ వివక్ష లేకుండా అన్ని సంక్షేమ పథకాలు అందిస్తామని, ముఖ్యంగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు త్వరగా అందేలా చూస్తామని చెప్పారు, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. పార్టీలు చూడకుండా అన్ని పథకాలు సమయానుకూలంగా అందిస్తామని తెలిపారు. ఈ పథకాలు పేద కుటుంబాల పెళ్లి భారాన్ని తగ్గిస్తాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ సర్కార్ అభివృద్ధి సంక్షేమానికి కట్టుబట్టింది. ప్రతి పేదవాడికి ప్రతి ఒక్క పథకం అందే విధంగా కృషి చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

**కొల్చారం మార్చి 15 ప్రభాతవార్త :** గ్రామాలను అందంగా, పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివని రంగంపేట గ్రామ సర్పంచ్ అరిగే స్వర్ణలత విజయ్ కుమార్ అన్నారు. కొల్చారం మండలం రంగంపేట గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో కార్మికులను శాలువాలతో సన్మానించి కొత్త బట్టలు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిట్కుల సురేష్, పంచాయతీ కార్యదర్శి రాజు, వార్డు సభ్యులు శంకర్, సాయిగౌడ్, మేఘమాల, సుగుణమ్మ, మమత, సత్తెమ్మ, నర్సింలు, వెంకట్ గౌడ్, పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో రోగులకు పండ్ల పంపిణీ

**నర్సాపూర్ మార్చి 15, ప్రభాతవార్త:** జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని జనసేన పార్టీ ని యొ ా జ క ా వ ర్గ నాయకులు శాఖ మూరి యాదగిరి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ కార్యా లయం వద్ద శాఖమూరి యాద గిరి చేతులమీదుగా జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించారు. జన సేన పార్టీ ఆవిర్భావ సందర్భం గా నర్సాపూర్ ప్రభుత్వ ఆసు పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతం చేయడానికి తన వంతుకృషి చేస్తానని శాఖమూరి యాదగిరి అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు శాఖమూరి యాదగిరి తో పాటు నాయకులు కృష్ణవేణి, లక్ష్మి ,విజయ్, కుమార్ తదితరులున్నారు.



నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలోజనసేన పార్టీ ఆధ్వర్యంలో రోగులకు పండ్ల పంపిణీ చేస్తున్న నియోజకవర్గ నాయకులు శాఖమూరి యాదగిరి తదితరులు

## ఉప్పు లింగాపూర్ తండాలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం

**వెల్దుర్తి, మార్చి 15, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదింటి కల సహకారమైందని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ టి పి సి సి కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి అన్నారు. ఆదివారం నాడు మండలంలోని ఉప్పు లింగాపూర్ తండాలో నిర్మించుకున్న ఇందిరమ్మండ్ల గృహప్రవేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశంలో రిబ్బన్ కట్ చేసి కారణం చేసి సామూహిక గృహప్రవేశంలో పాల్గొన్నారు. ప్రజా పాలనలో నిరుపేదలందరికీ ఇందిర మైండ్లో కట్టించి ఇస్తామని ఇచ్చారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని ప్రతి గడపకు చేరే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అందుకు ప్రతి పేదింటికి సంక్షేమ పథకాలు అందాల అన్నది ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. అందరూ బాగానే నిరుపేదలకు ఇంద్ర మహిళలను నిర్మించి ఇస్తున్నామని అన్నారు. వెల్దుర్తి మండల అభివృద్ధికి 3.07 కోట్లు నిధులు మంజూరు....అలాగే వెల్దుర్తి మండల అభివృద్ధికి రూపాయలు 3.07 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆవుల రాజిరెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ మండలానికి భారీగా నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. 14 ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడలకు నిర్మాణానికి 1.40 కోట్లు. 12 మహిళా సమైక్య భవనాల కోసం రూపాయలు ఒక కోటి 20 లక్షల రూపాయలు. వీటితోపాటు 8 పాఠశాలల్లో టాయిలెట్ నిర్మాణానికి 16 లక్షలు. ఉపాధి హామీ కింద రూపాయలు 31 లక్షల మంజూరు అయ్యాయని ఆయన వెల్లడించారు. గ్రామాల్లో ప్రజలందరూ పార్టీలకతీతంగా పాల్గొని గ్రామ అభివృద్ధికి పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



ఆర్థిక సాయం అందజేస్తున్న మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా

**శివ్వంపేట, మార్చ్ 15 ( ప్రభాతవార్త ) :** శివ్వంపేట మండలంలోని పాంబండ గ్రామానికి చెందిన కుమ్మరి నాగరాజు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా విషయం మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా బాధిత కుటుంబాన్ని పరామర్శించి 10వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా పోతుల బొగుడ గ్రామానికి చెందిన కుమ్మరి సాయి కుమార్ ప్రమాదవశాత్తు మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 5వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు, అదే గ్రామానికి చెందిన పోచయ్య మృతి చెందగా కుటుంబాన్ని పరామర్శించి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట సర్పంచ్ రాజపేట వెంకటేశ్వర్, మాజీ సర్పంచ్ రాజశేఖర్ గౌడ్, ఉప సర్పంచ్ నాగోల్ల ఆంజనేయులు, నాయకులు పత్రాల పెంట గౌడ్, పత్రాల ప్రశాంత్ గౌడ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద చింతకుంటలో గ్రామ పంచాయతీ వర్కర్స్ కు సన్మానం

**నర్సాపూర్ మార్చి 15, ప్రభాతవార్త.** నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామంలో గ్రామ సర్పంచ్ గుండె శివకుమార్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ కు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మోజం హుస్సేన్ హాజరయ్యారు. ఈ మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ వర్కర్స్ కు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## రంజాన్ తోఫా పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, మార్చి 15 ప్రభాతవార్త :** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే గారికి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం తరపున ఏర్పాటుచేసిన రంజాన్ గిఫ్ట్ ప్యాకెట్ (తోఫా)ను నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసం పవిత్ర మాసం, తెలంగాణ ప్రభుత్వం ముస్లిం సోదరీ సోదరీమణుల శ్రమలు, భక్తిని గౌరవించి ఈ తోఫాను అందిస్తోంది. మా ప్రభుత్వం అందరి మతాలు, సంప్రదాయాలను గౌరవిస్తూ, సమానంగా అందరికీ సంక్షేమం చేరువ చేయాలని కృతసంకల్పం. రంజాన్ ఆశీర్వాదాలతో అందరూ ఆరోగ్యంగా, సుఖశాంతిగా ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ముస్లిం సమాజం ప్రతి ఒక్కరూ సంతోషంగా ఆనందించారు. రంజాన్ పవిత్ర మాసం, మా ప్రభుత్వం అందరి మతాలను గౌరవిస్తూ సంక్షేమం అందిస్తుంది.

## ఘనంగా భక్తాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

**అక్కన్నపేట, మార్చి 15, ప్రభాతవార్త:** అక్కన్నపేట మండలం పోతారం (జె) గ్రామంలో ఆదివారం రోజున నిర్వహించిన శ్రీ భక్తాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్స వ కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన హోమాలు, పూజలు, ప్రతిష్టాపన కార్యక్రమాలను దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**మనూర్, మార్చి 15, ప్రభాతవార్త:** మండల పరిధిలోని దోసపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ బిరధర్ దత్తు కుమారుల, సర్పంచ్ సోదరుడు బిరధర్ మహేష్ కుమారుడి, కుమార్తెల నూతన వస్త్రధారణ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు బిరధర్ దత్తు, సర్పంచ్‌లు సిద్దరెడ్డి, మోహన్‌రెడ్డి, అంజిరెడ్డి, సర్దార్ నాయక్, నారాయణ జాదవ్, బ్రహ్మానందరెడ్డి, పండరిరెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు విష్ణువర్ధన్‌రెడ్డి, విఠల్‌రావు, అమృత్ తదితరులు పాల్గొన్నారు.



దోసపల్లిలో చిన్నారులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

## భారతీయ జనతా పార్టీలో చేరికలు..

**చిలిపిచెడ్, మార్చి 15 ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ చిలిపిచేడ్ మండల అధ్యక్షులు అజమరి నగేష్ ఆధ్వర్యంలో బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్, అధ్యక్షతన మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు సమక్షంలో చిలిపిచేడ్ మండల పరిధిలోని గ్రామాలకు చెందిన కాం గ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు సంబం ధించిన నాయకులు భారీగా ఎంపి చేతుల మీదుగా బిజెపి కండువా కప్పుకొని బిజెపి పార్టీలో చేరడం జరిగింది. బిజెపి పార్టీలో చేరిన వారి పేర్లు ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, శివ శంకర్ గౌడ్, మధు మల్లేష్ గౌడ్, బొగ్గుల శీను, చంద్ర గౌడ్, నర్సింలు, రమేష్ గౌడ్, బిక్షపతి, భవాని నరసింహులు, మంనే యాదగిరి, బిక్షపతి, పండరి, కూసంగి రమేష్. ఈ కార్యక్రమంలో బిజెపి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్ , జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్ , జిల్లా కార్యదర్శి సత్యనారాయణ గౌడ్ , మాజీ సర్పంచ్ పాండురంగారెడ్డి, మల్లేశం, అనంతరామ్ గౌడ్ తదితరులు ఉన్నారు.



బిజెపిలోకి ఆహ్వానిస్తున్న ఎంపి రఘునందన్‌రావు.

## బిజెపి గ్రామ పార్టీ అధ్యక్షునిగా జక్కుల సాయి

**కొండపాక, మార్చి 15, ప్రభాతవార్త:** కొండపాక మండల పరిధిలోని దుద్దెడ బిజెపి గ్రామ పార్టీ నూతన అధ్యక్షునిగా జక్కుల సాయిని అదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు నీల సత్యం, పార్టీ సీనియర్ నాయకులు గడ్డమిది రామస్వామి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుల మహాధర్నా జయప్రదం చేయండి

**సంగారెడ్డి మున్సిపాలిటీ మార్చి 15, ప్రభాతవార్త :** 2026-27 రాష్ట్ర బడ్జెట్ లో గీత కార్మికుల సంక్షేమానికి రూ.5వేలు కోట్లు కేటాయించాలని గత బడ్జెట్ లో కేటాయించిన రూ.70 కోట్లు ఈ మార్చి నెలలోనే ఖర్చు చేయాలని డిమాండ్ చేస్తూ ..మార్చి 17న ఉదయం 10 గంటల నుండి ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాకు గీత కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని కల్లుగీత కార్మికసంఘం సంగారెడ్డి విజ్ఞప్తి చేసింది . సంగారెడ్డి ప్రజాసంఘాల కార్యాలయంలో కల్లుగీత కార్మిక సంఘం ముఖ్య నాయ కుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ..జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం కలుగీత కార్మికులతో గౌడ కులస్తులకు గతంలో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర బడ్జెట్లో 5000 కోట్లు కేటాయించి వారి సంక్షేమానికి ఖర్చు చేయాలని . ఇప్పటికీ పెండింగ్లో ఉన్న ఎక్స్ రేసియా మిగతా 11 కోట్లు విడుదల చేయాలని. డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్ జిల్లా కమిటీ నాయకులు శ్రీనివాస్ గౌడ్ రవీందర్ గౌడ్ ప్రవీణ్ గౌడ్ మల్లేశం గౌడ్ అశోక్ గౌడ్ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ యాదగౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

**రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పి ఆర్ సి వెంటనే ప్రకటించాలి**

**సంగారెడ్డి మున్సిపాలిటీ మార్చి 15, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని పి.ఆర్.సి నివేదికను బహిర్గతపరిచి వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలకు చర్చలకు పిలిచి అందరి కి ఆమోదయోగ్యమైన ఫిట్మెంట్ తో అమలు చేయాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకట్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) సంగారెడ్డి జిల్లా కార్యాలయ భవన నిర్మాణ పనులు పాత డి ఆర్ డి ఏ ప్రాంగణం బైపాస్ రోడ్ వద్ద ఆదివారం టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి. లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ప్రారం భించారు. అనంతరంజిల్లా కమిటీ సమావేశం కే. కే. భవన్ లో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి. లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వై.జ్ఞాన మంజరి, జిల్లా అధ్యక్షులు కే. అశోక్, ప్రధాన కార్యదర్శి బి. సాయిలు, ఉపాధ్యక్షులు కోశాధికారి పి .శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శిలు బి. అరుణశ్రీ ఎం. శామయ్య బి. సాయితేజ, ఎం. నరేష్, ఏ. జగన్మోహన్, వి. అనురాధ, ఆర్. సింహాచలం, సిహెచ్. విట్టల్, సిహెచ్. కృష్ణంరాజు, బి. శివరాజ్, ఏం. విజయ్ కుమార్ కేజీబీవీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు విశాలాక్షి , జిల్లా కమిటీ సభ్యులు రంగయ్యా నాయుడు, వై. సైమన్, కృష్ణ, సౌభాగ్య, కిష్టయ్య, పెంచలయ్య, శ్రీరాం నాయక్, అవినాష్ కుమార్, రవి కుమార్, పి .కిషన్, బసవరాజ్, అంజయ్య, వినోద్, వెంకటేష్,గంగమోహన్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ రాజకీయాలపై హరీష్‌రావు దృష్టి...!

**హుస్నాబాద్ రూరల్, మార్చి 15, ప్రభాతవార్త :** హుస్నాబాద్ పట్టణంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు దృష్టి సారించారు. ఆదివారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్‌తో కలిసి మున్సిపల్ బీఆర్ఎస్ కౌన్సిలర్లు గడిపె సంపత్, బొల్లి శ్రీనివాస్, వాల సుప్రజనవీన్‌రావు, గాదపాక రవిందర్‌లు హరీష్‌రావును మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు.
ఈ సందర్భంగా హుస్నాబాద్‌లో జరుగుతున్న తాజా రాజకీయ సమీకరణాలు, పార్టీ పరిస్థితులు, కార్యకర్తల సమస్యలపై వివరంగా చర్చించినట్లు అందిన సమాచారం మేరకు తెలిసింది. ముఖ్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలను కొంతమంది అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని కౌన్సిలర్లు హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్లారని అయితే
దీనిపై స్పందించిన హరీష్ రావు కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్న అధికారుల వివరాలను రాసిపెట్టుకో వాలని సూచించినట్లు సమా చారం. సరైన సమయంలో అలాంటి అధికారులకు తగిన విధంగా సమాధానం చెబుతామని ఆయన వ్యాఖ్యానించినట్లు పార్టీ వర్గాల ద్వార తెలిసింది. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ భయపడవద్దని, పార్టీ



కోసం కష్టపడుతున్న నాయకులు, కార్యకర్తలను ఎప్పటికీ మరిచిపోమని హరీష్‌రావు భరోసా ఇచ్చినట్లు పేర్కొన్నారు. పార్టీని బలంగా పట్టుకొని నిలబెట్టిన వారందరికీ బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేసినట్లు తెలిసింది. ఈ భేటీ హుస్నాబాద్ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

## మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో పని చేస్తుంది

**కాంగ్రెస్ నాయకులు హరికృష్ణ, ఎం.డి.ఇమామ్**




నిరుపేద ముస్లింలకు రంజాన్ తోఫాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, మార్చి 15,ప్రభాతవార్త :** మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో పని చేస్తుందని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు)లు అన్నారు. జిల్లా కేంద్రంలోని విపంచి ఆడిటోరియంలో రంజాన్ పండుగ సందర్భంగా నిరుపేద ముస్లింలకు రంజాన్ తోఫాలను అందజేసి వారు మాట్లాడారు. కేంద్రంలోని మోడీ సర్కార్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు ఏనాడు ముస్లిలం సంక్షేమాన్ని పట్టించుకున్న పాపానపోవడం లేదన్నారు. మైనార్టీలు అభివృద్ధి చెందాలంటే కేంద్రంలో రాహుల్‌గాంధీ అధికారంలోకి రావాలన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ సర్కార్‌లోని సిఎం రేవంత్‌రెడ్డితోనే సాధ్యమవుతుందన్నారు. నిరంతరం పేదల సంక్షేమానికి కృషి చేస్తున్న సిఎం రేవంత్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా నిలువాలన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నంత కాలం రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇచ్చి మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలు చేసిన ముస్లిం రిజర్వేషన్ ఇప్పటికి కొనసాగుతుందని గుర్తు చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎల్లం, రియాజుద్దీన్, మీసం మహేందర్‌యాదవ్, షాబుద్దీన్, గయాజుద్దీన్, రషద్, హర్షద్, విజయ డానియల్, అజ్మత్, మున్న, సలీం, శ్రీనివాస్, బాబా,మైపాల్‌రెడ్డి, స్రవంతి, నరేష్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులకు ఘన సత్కారం

**పిపిఈ కిట్లు డ్రెస్ కోడ్ పంపిణీ**

**కొమురవెల్లి, మార్చి 15,ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని కొమురవెల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో ఆదివారం ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా సర్పంచ్ గొల్లపల్లి పద్మ అందజనేయులు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి సన్మానం, పిపిఈ కిట్లు, డ్రెస్ కోడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడివో లక్ష్మప్ప, ఎంపివో శ్రీనివాస్‌వర్మ, పంచాయతీ కార్యదర్శి రాజు, ఉప సర్పంచ్ పోతుగంటి శ్రీనివాస్, వార్డు సభ్యులు మహాదేవుని శశిధర్, శ్రీకాంత్, స్వప్ననాగరాజు, శ్రీలత సాగర్, మల్లేశం, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



గ్రామ పంచాయతీ కార్మికులను సన్మానిస్తున్న దృశ్యం

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటా

**: యువ నాయకులు రాజేశ్వర్‌రెడ్డి**

**చిన్నకోడూరు, మార్చి 15, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని చిన్నకోడూరులో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జంగపల్లి రాములు, బైండ్ల ఎల్లవ్వ కుటుంబీకులను యువ నాయకులు వంగ రాజేశ్వర్‌రెడ్డి ఆదివారం పరామర్శించి ఓదార్చారు. బాధిత కుటుంబీకులకు ధైర్యం చెప్పి రూ.5 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. అనంతరం యువ నాయకులు వంగ రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబీకులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన వంగ రాజేశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట కుండే తిరుపతి,(బీరన్న) తదితరులు ఉన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

## నాలో శక్తి ఉన్నంత వరకు ప్రజల సేవలోనే ఉంటా

**కాంగ్రెస్ సర్కార్ ముస్లింలకు ఇచ్చిన**

**ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చడం లేదు : హరీష్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** నాలో శక్తి ఉన్నంత వరకు సిద్దిపేట ప్రజల సేవలో ఉంటానని మాజీ మంత్రి,ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట మిలాన్‌గార్డెన్‌లో ఆదివారం సిద్దిపేట ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాలు పంపిణీ చేసి మాట్లాడారు. కెసిఆర్ సిఎంగా ఉన్నప్పుడు షాదీముబాకర్ పథకాన్ని తీసుకవచ్చి లక్ష రూపాయాల చొప్పున ఆర్థిక సహాయం అందించారని తెలిపారు. ఇమామ్, మోజోన్లకు జీతాలు ఇచ్చింది మొట్టమొదటి సిఎం కెసిఆర్ అన్నారు. విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమని కెసిఆర్ రాష్ట్ర వ్యాప్తంగా 204 మైనార్టీ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశారని తెలిపారు. 4వేల కోట్లు ముస్లిం మైనార్టీల కోసం బడ్జెట్‌లో పెడుతున్నామని చెప్పారు తప్ప అమలు చేయడం లేదన్నారు.కాంగ్రెస్ సర్కార్ ముస్లింలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చడం లేదన్నారు. కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి. గుండు భూపేష్, వంగ తిరుమల్‌రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



రంజాన్ తోఫాల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న హరీష్‌రావు

### ఎల్లమ్మ తల్లి అనుగ్రహంతో మళ్ళీ కెసిఆర్ సిఎం కావాలి

**మళ్లీ మంచి రోజులు రావాలి : హరీష్‌రావు**

గుర్రాలగొంది ఎల్లమ్మ తల్లి అనుగ్రహంతో మళ్ళీ కెసిఆర్ సిఎం కావాలి మళ్ళీ మంచి రోజులు రావాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు అకాంక్షించారు. నారాయణరావుపేట మండలం గుర్రాలగొంది గ్రామంలో నిర్వహిస్తున్న రేణుక ఎల్లమ్మ దేవాలయ సిద్ధోగంలో ఆదివారం పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కెసిఆర్ రైతు బంధు తేస్తే కాంగ్రెస్ బంద్ చేస్తుందని ఇప్పటికి కూడా రైతు బంధు వేయలేదన్నారు. కెసిఆర్ కృషి ఫలితమే నేడు పచ్చని పంట పొలాలు దర్శనమిస్తున్నాయన్నారు. గుర్రాలగొంది గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకున్నామని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో అన్నింటా మంచి జరగాలని ప్రజలందరు సుఖ:సంతోషాలతో ఉండాలని అకాంక్షించారు. అనంతరం పోచమ్మ దేవాలయం వద్ద నిర్వహించిన బోనాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులు అరోగ్యంగా ఉంటేనే ప్రజలు అరోగ్యంగా ఉంటారు

**సర్పంచ్ మల్లం కనకవ్వ**

**కొండపాక, మార్చి 15, ప్రభాతవార్త:** పారిశుధ్య సిబ్బంది అరోగ్యంగా ఉంటేనే గ్రామ ప్రజలందరు అరోగ్యంగా ఉంటారని కుకునూరుపల్లి సర్పంచ్ మల్లం కనకవ్వ అన్నారు. అదివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణళికలో భాగంగా పంచాయతీ కార్మికులకు సబ్బులు, సర్పు, కొబ్బరి నూనె తదితర నిత్యవసర సరుకులను కార్యదర్శి స్వప్నతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అమె సూచించారు. గ్రామ ప్రజలందరు అరోగ్యంగా ఉండాలంటే కార్మికులు అరోగ్యంగా ఉండాలన్నారు. అనారోగ్యలకు కారణమైన చెత్త చెదారాన్ని ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్తను తడిచెత్తగా, పొడి చెత్తగా వేరు చేసి గ్రామ పంచాయతీ ట్రాక్టర్ పోయాలని అమె సూచాంచారు. కార్మికుల కోసం ప్రభుత్వం పంపిణీ చేస్తున్న నిత్యవసర సరుకులను సద్వినియోగం చేసుకోవాలని సూచాంచారు. రోగాల భారినపండకుండా పంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొంతి సత్తయ్య, వార్డు సభ్యులు, కారోబార్ రాజు, కార్మికులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు వాసవి క్లబ్ సభ్యులు పంచాయతీ మహిళ కార్మికులకు శాలువాలు కప్పి సన్మానం చేసి చీరలు పంపిణీ చేశారు. అదే విధంగా కొండపాక మండల పరిధిలోని వెలికటలో గ్రామ పంచాయతీ కార్మికులను సర్పంచ్ బూరుగ్గల మానస సురేందర్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి మాట్లాడారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, కార్యదర్శి నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.




పంచాయతీ కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన దృశ్యం

## జాతీయ సమైక్యతా శిబిరానికి తారా విద్యార్థిని

**సంగారెడ్డి బ్యూరో మార్చి 15, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా కర్ణాటకలోని కర్ణాటక విశ్వవిద్యాలయం, ధార్వాడ్‌లో నిర్వహిస్తున్న జాతీయ సమైక్యతా శిబిరానికి తారా కళాశాలకు చెందిన గీత బి ఏ ద్వితీయ ఎంపిక కావడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. యువతలో జాతీయ సమైక్యతను, భిన్నత్వం లోఏకత్వభావనను పెంపొందించడానికి కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ దేశంలోని వివిధ రాష్ట్రాలలో జాతీయ సమైక్యత శిబిరాలను నిర్వహిస్తుందని తెలిపారు.

తెలంగాణ రాష్ట్రము నుండి కర్ణాటక రాష్ట్రంలో నీ ధార్వాడ్ విశ్వవిద్యాలయంలో ఈనెల 11 నుండి 17వ తేదీ వరకు జరుగుతున్న జాతీయ సమైక్యతా శిబిరానికి తమ కళాశాల విద్యార్థిని గీత బి.ఏ. ద్వితీయ ఎంపికై ఆ శిబిరంలో పాల్గొంటున్నారని, తెలంగాణ నుండి బయలుదేరిన పదిమంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల బృందంలో ఉమ్మడి మెదక్ జిల్లా నుండి ముగ్గురు విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని, అందులో తమ కళాశాలకు చెందిన గీత బి.ఏ. ద్వితీయ ఉండడం కళాశాలకు గర్వకారణమని తెలిపారు .




జాతీయ సమైక్యత ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

## అంగరంగ వైభవంగా శ్రీ భ్రమరాంభ మల్లికార్జున స్వామి కళ్యాణం



శ్రీ భమరాంభ మల్లికార్జున స్వామి కళ్యాణంలో పాల్గొన్న దృశ్యం

**తొగుట, మార్చి 15,ప్రభాతవార్త :** తొగుట మండల కేంద్రంలో ఆదివారం యాదవ కులస్తుల శ్రీ భమరాంభ మల్లికార్జున స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం యాదవ కులస్తులు మాట్లాడుతూ లోకకళ్యాణార్థం గ్రామం పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని స్వామి వారి కళ్యాణం నిర్వహిం చినట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.సాయంత్రం అగ్నిగుండాలు నిర్వహిం చారు. కళ్యాణ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ పాగాల శోభ కొండల్‌రెడ్డి, ఉప సర్పంచ్ బండారి తిరుపతి, నిరంజన్‌రెడ్డి, అక్కం స్వామి, భరత్‌తేజ, సీత ఐల్లయ్య, బండారి అంజనేయులు, లెంకల అంజ నేయులు,కోడెల మహేష్, బండారి మల్లేశం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన స్వామి ఆలయం

**కొమురవెల్లి, మార్చి 15,ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయం 9వ అదివారం అగ్నిగుండాలతో భక్తులతో కిటకిటలాడింది. స్వామి వారిని వేలాది మంది భక్తులు దర్శించుకోవడంతో పాటు అభిషేకాలు,పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం, కేశ ఖండన,గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈవో కృష్ణప్రసాద్, ఆలయ అధికారులు, సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారు. కాగా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఆమె వెంట మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్,పార్టీ తదితరులు ఉన్నారు.



స్వామి వారి దర్శనానికి తరలివచ్చిన భక్తజనం

## కాంగ్రెస్ నిరుపేదల ప్రభుత్వం

**మాజీ ఎమ్మెల్యే తూంకుంటా నర్సారెడ్డి**

**కొండపాక, మార్చి 15, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల ప్రభుత్వమని గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే తూంకుంటా నర్సా రెడ్డి అన్నారు. అదివారం కుకునూరుపల్లి మణ్డల పరిధిలోని మంగోల్‌లో ముష్ణం కవిత సర్వయ్యగౌడ్ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశానికి అయన ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. నిరుపేదల సొంతిటి కలను సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గూడులేని నిరుపేదలను గుర్తించి ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం రూ॥ 5 లక్షలను మంజూరి చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గల ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా కొండపాక మండల పరిధిలోని జప్తినాచారంలో ఎన్అర్ఈజిఎస్ నిధులు రూ॥ 10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి అయన భూమి పూజ చేశారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్‌రెడ్డి, వాసరి లింగరావు, దమ్మక్కపల్లి సర్పంచులు కర్ణాకర్, ఉప సర్పంచ్ రవీందర్, నాయకులు ముష్ణం శ్రీనివాస్‌గౌడ్, అండామ్మ, యెల్లు శ్రీనివాస్‌రెడ్డి, సాహిన్, మహేందర్, పిట్ల రాములు, తూం మహేందర్, మిట్టపల్లి రుషి తదితరులు పాల్గొన్నారు.



మంగోల్‌లో ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం చేయిస్తున్న తూంకుంటా నర్సారెడ్డి

### ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన గిరిధర్‌రెడ్డి

**జహీరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మధులైతాండలో నిరుపేద మహిళ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని రాష్ట్ర సెట్విన్ చైర్మన్ నందారం గిరిధర్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన గిరిధర్‌రెడ్డిని ఇందిరమ్మ ఇంటి యజ మానులు ఘనంగా సన్మానించారు. పేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని గిరిధర్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, గ్రామ సర్పంచ్ చందర్ పవార్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లి అధ్యక్షులు నాగిరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదరర్శి జగదీశ్వర్‌రెడ్డి, నాయకులు జుబేర్ పటేల్, భీమ్‌సింగ్ పవార్, విఠల్ పవార్ తదితరులు పాల్గొన్నారు.



మధులై తాండలో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభిస్తున్న సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి

## ప్రగతి ప్రణాళికలో అందరూ భాగస్వాములు కావాలి

**పెద్దశంకరంపేట, మార్చి 15, ప్రభాతవార్త :** ప్రగతి ప్రణాళికలో అధికారులు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని ఎంపీడీఓ క్రాంతికుమార్ అన్నారు. ఆదివారం స్థానిక గ్రామపంచాయితీ ఆవరణలో నిర్వహిస్తున్న నర్సరీని ఆయన పరిశీలించారు. ప్రభుత్వం 99 రోజుల ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. గ్రామాలకు అవసరమైన మొక్కలను పెంచడంతో పాటు వాటిని సంరక్షి ంచాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ జాకీరాస్సేన్, గ్రామకార్యదర్శి వెంకటరాములు తదితరులు పాల్గొన్నారు.

**నర్సరీని పరిశీలించిన గ్రామ సర్పంచ్ ఉదయ్ కుమార్..**

**నర్సాపూర్ మార్చి 15, ప్రభాతవార్త.** నర్సాపూర్ మండల పరిధిలోనినత్నయపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద నిర్వహిస్తున్న నర్సరీని శనివారం గ్రామ సర్పంచ్ ఉదయ్ కుమార్ పరిశీలించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన గ్రామ నర్సరీని గ్రామ సర్పంచ్ ఉదయ్ కుమార్ పరిశీలించి ఈ నర్సరీలో వివిధ రకాల మొక్కలు నాటాలని నిర్వాహకులకు సూచించారు.



నత్నాయపల్లి గ్రామంలో చేపట్టిన నర్సరీని పరిశీలిస్తున్న గ్రామ సర్పంచ్ ఉదయ్ కుమార్

## రోడ్డు ప్రమాద బాధితులకు అండగా ఉంటా

**మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు**

**హవేళీఘనపూర్,మార్చి 15,ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో ముగ్గురు చనిపోవడం చాలా దురదృష్టకరమని, వారి కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటానని మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు అన్నారు. మెదక్ జిల్లా రాంపూర్ జాతీయ రహదారిపై మొన్న (శనివారం) జరిగిన రోడ్డు ప్రమాదంలో హవేలీఘనపూర్ మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన తండ్రి-కుమారుడు అమృత్ గౌడ్, రిషి వర్ధన్ గౌడ్, అలాగే వారి అల్లుడు సాయ్ గౌడ్ మృతి చెందడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఆదివారం బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే రోహిత్‌రావు పరామర్శించారు.

**రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మరణించడం చాలా బాధాకరం.**

బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మదేవేందర్ రెడ్డిశనివారం జరిగిన జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మదేవేందర్ రెడ్డి ఆదివారం బూరుగుపల్లి గ్రామానికి చేరుకుని అమృత్ గౌడ్, రిషి వర్ధన్ గౌడ్ పార్థివ దేహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఒకే ప్రమాదంలో తండ్రి, కుమారుడు, అల్లుడు ప్రాణాలు కోల్పోవడం చాలా దురదృష్టకరమని అన్నారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని పేర్కొంటూ బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వీరివెంట బూరుగుపల్లి మాజీ సర్పంచ్ చెన్న గౌడ్,హవెలిఘనపూర్ సర్పంచ్ సాయిలు, నాయకులు బాలరాజ్, రవీందర్ గౌడ్,సాప.సాయిలు, రాంచంద్రం రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.



బూర్గుపల్లిలో రోడ్డు ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు



భూమిపూజ చేస్తున్న ఆవుల రాజిరెడ్డి.

## సిసిరోడ్డు పనులకు భూమిపూజ

**చిలిపిచెడ్, మార్చి 15 ప్రభాతవార్త :** మండలంలోని అజ్జమర్రి గ్రామంలో శుక్రవారం నాడు సాయంత్రం పీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ ఇన్చార్జి ఆవుల రాజు రెడ్డి గ్రామానికి సంబంధించిన సీసీ రోడ్డు కు గ్రామ సర్పంచ్ బేగరి యశోద బిక్షపతి గారి ఆధ్వర్యంలో సిసి రోడ్డు పనుల కొరకు భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అజ్జమర్రి గ్రామానికి సిసి రోడ్డు సుమారుగా తొమ్మిది లక్షల రూపాయలతో మంజూరైనట్లు తెలియజేశారు గ్రామంలో పల్లె ప్రగతి ప్రజాపాలన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రధాన వీధులలో పిచ్చి మొక్కలు డ్రైనేజీ సిసి రోడ్లు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో శుభ్రపరచడం జరిగింది అదేవిధంగా గ్రామానికి సంబంధించి సిసి రోడ్లు గాని డ్రైనేజీలు అవసరం మేరకు మంజూరు చేస్తామని అలాగే గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు పేదలకు కట్టుకున దలిచి ఆసక్తి గలవారికి మంజూరు చేయడం జరుగుతుందని అజ్జమర్రి గ్రామ అభివృద్ధికి గ్రామ సర్పంచి యశోద బిక్షపతి తో తను కూడా భాగస్వామిని అవుతానని అందుకు గ్రామంలోని ప్రతి కార్యకర్త కలిసికట్టుగా ఉండి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బేగరి యశోద బిక్షపతి, మాజీ సర్పంచ్ పరశురాం రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు కొత్తకాపు శ్రీనివాస్ రెడ్డి, సుమ్మకపేట సర్పంచ్ బెస్త దుర్గచలం, గంగారం సర్పంచి సుధీర్ రెడ్డి, రహీంగూడా సర్పంచ్ ఆనంద్ నాయక్, నాయకులు విశ్వాంబర స్వామి, పండరి, రవీందర్ రెడ్డి, పాపయ్య, విట్టల్ గౌడ్, గంగ రాములు, నరేష్, మొగులయ్య, రాములు ఆయా గ్రామాల నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### నాగల్‌గిద్దలో ఐకెపి భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

**నాగల్‌గిద్ద, మార్చి 15, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నాగల్‌గిద్దలో ఇందిరా క్రాంతి పథకం (ఐకెపి) కార్యాలయ భవనం, జడ్పీహెచ్ఎస్ ప్రహారిగోడ నిర్మాణాలకు ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పార్టీ నాయకులతో కలిసి భూమి పూజా కార్యక్రమం నిర్వహించి భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ 30లక్షల రూపాయలతో భవనాన్ని నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ హాయంలో అభివృద్ధి పనుల జాడ కానరాలేదన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో అభివృద్ధి పనులు దశల వారిగా కొనసాగిస్తున్నామన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ మహేశ్వరరావు, మాజీ సొసైటీ చైర్మన్ శ్రీకాంత్, సర్పంచ్ లక్ష్మి లక్ష్మణ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు సంజీవ్ పాటిల్, అనిల్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.



నాగల్‌గిద్దలో ఐకెపి భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

### ఎమ్మెల్యే సహకారంతో సిసి రోడ్డు పనులు ప్రారంభం..

**నార్సింగి, మార్చి 15, ప్రభాతవార్త:** ఎన్.ఆర్.ఈజీఎస్ లో మంజూరు అయిన 5 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం పనులకు నార్సింగి మండలం శంకాపూర్ తాండ సర్పంచ్ మహేందర్ సింగ్ ఆధ్వర్యంలో ఆదివారం భూమి పూజ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా మహేం దర్ సింగ్ మాట్లాడుతూ తండాలో అన్ని వీధులలో బురదమయం లేకుండా సిసి రోడ్లు వేస్తామని అన్నారు.ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో అధిక నిధులు తీసుకొచ్చి తండాలో ప్రయోజన సాకర్యార్థం కోసం ఈ పనులను చేపడుతున్నట్లు చెప్పారు. ముఖ్యంగా తండాలో ఏమి సమస్యలు ఉన్నాయి ప్రజలు ఏమి కోరుకుంటున్నారు అనే విషయంపై వార్డులలో పర్యటిస్తున్నామని అందులో అత్యవసరమైన పనులను గుర్తించి సత్వరమే ప్రజలకు అవసరం పడే పనులను చేపడుతున్నామని అన్నారు.రోడ్లు వీధిలైట్లు పారిశుభ్రత త్రాగునీరు సమస్య లేకుండా చూస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేష్,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



శంకాపూర్ తాండలో సిసి రోడ్డుపనులు ప్రారంభిస్తున్న దృశ్యం

### సిసి రోడ్డు పనులు ప్రారంభం..

**నార్సింగి, మార్చి 15, ప్రభాతవార్త:** నార్సింగి మండల కేంద్రాన్ని రాబోయే మూడు సంవత్సరాలలో జిల్లా లోనే అభివృద్ధిలో తొలి స్థానంలో నిలుపుతామని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఆదివారం నార్సింగి పట్టణ కేంద్రంలోని 5, 10, 13వ వార్డులలో ఎన్.ఆర్.ఈజీఎస్ లో మంజూరు అయిన 25 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం పనులకు ఉప సర్పంచ్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది నార్సింగి కు దాదాపు 90 లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు 96 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి నిర్మాణం చేపడుతున్నామని,ఇప్పుడు 25 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని అన్నారు.వంద శాతం సీసీ రోడ్లు నిర్మించి,ఇళ్లు లేని పేదలు లేకుండా రాష్ట్రాన్ని తీర్చి దిద్దడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు.గ్రామభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,జిల్లా ఇంచార్జి వివేక్ వెంకట స్వామి,చెరుకు శ్రీనివాస్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణానికి ఇంకా నిధులు అవసరమున్నాయని చెరుకు శ్రీనివాస్ రెడ్డి కృషి చేసి నిధులను మంజూరు చేయించాలని ఉప సర్పంచ్ రాజేందర్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుజాత,ఉప సర్పంచ్ యెన్నం రాజేందర్ రెడ్డి,వార్డు సభ్యులు కందరి నవీన్,జీవిత రాజు,అటో జానీ,కటికె రాజేందర్,ఆకుల నరేష్,బాచి స్వామి,మాజీ వైస్ ఎంపీపీ ఆకుల మల్లేశ్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బక్కన్నగారి సంపత్ రెడ్డి,రాజేష్, జహీర్,స్వామి తదితరులు పాల్గొన్నారు.



నార్సింగిలో సీసీ రోడ్డుపనులు ప్రారంభిస్తున్న దృశ్యం

## భవనాల నిర్మాణాలకు ఎమ్మెల్యే భూమి పూజ

**మనూర్, మార్చి 15, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాయికోడ్, రాణాపూర్ గ్రామాల్లో మహిళా సమైఖ్య భవనాల నిర్మాణాలకు ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి భవనాల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో 10లక్షల రూపాయలతో మహిళా సమైఖ్య భవనాల నిర్మాణాలకు శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. మహిళా సంఘాలు అవకాశాలను సద్వినియోగం చేసుకుంటు ఆర్థికంగా స్థిరపడాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో రాణాపూర్, మాయికోడ్, ముక్తంపూర్, తుమ్నూర్ గ్రామాల సర్పంచ్‌లు ఎంబడి సంగారెడ్డి, కరణం కృష్ణ, మోహన్‌రెడ్డి, సంజీవ్, ఆయా శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



రాణాపూర్‌లో మహిళా సమైఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

### శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా రూ.11,61,000 పద్మకు అందజేత

**వెల్దుర్తి. మార్చి 15, ప్రభాతవార్త :** మండలంలోని హస్తాల్పూర్ గ్రామానికి చెందిన ఆవుల దుర్గయ్య శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో 21000 ఎఐపి పాలసీ తీసుకున్న 7 నెలలోనే ప్రమాదవశాత్తు వెల్దుర్తి హల్దిబాగులో మునిగి ముత్యందాడు. అందుకుగాను ఆదివారం నాడు దుర్గయ్య నామిని అయిన భార్య పద్మ కు ఆ సంస్థ ద్వారా 11 లక్షలు 61,000 చెల్లించడం జరిగింది. హస్తాన్పూర్ సర్పంచ్ నరసింహ రెడ్డి చేతులమీదుగా చెక్కును నామినేకి ఇవ్వడం జరిగింద నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జూనియర్ ఆర్ ఎం శ్రీనివాస్ మేనేజర్ రవి ఇతర అధికారులు పాల్గొన్నారు.



బాధితురాలు పద్మకు చెక్కును అందజేస్తున్నశ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌సంస్థ ప్రతినిధులు